# క్రైమ్ మిర్రర్ ®

Voice of Anti Corruption

హైదరాబాద్
22-6-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:16
సంచిక: 92

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




2లో

## ఢిల్లీలో సీఎం రేవంత్‌రెడ్డి

మెట్రో అనుమతులపై కేంద్రంతో తేల్చుకునేందుకు సిద్ధం

ఎస్‌బీఐ భూవివాదంపై ఆర్థిక మంత్రికి ఫిర్యాదు చేసే అవకాశం.. హైకమాండ్‌తో మంతనాలు

న్యూఢిల్లీ: రాష్ట్ర అభివృద్ధి ప్రాజెక్టులే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరోసారి ఢిల్లీ బాట పట్టారు. ఆదివారం రాత్రి ముంబై మీదుగా హస్తినకు చేరుకున్నారు.

- మిగతా 2వ పేజీలో

# ‘నీట్’ కఠినమే

రద్దయిన పరీక్షతో పోలిస్తే క్లిష్టంగా పునఃపరీక్ష ప్రశ్నాపత్రం

బయాలజీ సులభం, కెమిస్ట్రీ, ఫిజిక్స్ కఠినం

రాష్ట్రంలో నీట్‌కు దరఖాస్తు చేసుకున్న 65,790 మంది విద్యార్థులు

90 శాతం మంది పరీక్షకు హాజరైనట్టు వెల్లడి

గతేడాది తరహాలోనే కటాఫ్‌లు ఉండొచ్చని నిపుణుల అంచనా



అమరావతి: వైద్య విద్యా యూజీ కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించిన నీట్ యూజీ--2026 పునఃపరీక్ష దేశవ్యాప్తంగా ఆదివారం ముగిసింది. గత మే 3న జరిగిన తొలి పరీక్ష ప్రశ్నాపత్రం లీక్ వివాదాల కారణంగా రద్దు కావడంతో, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) పునఃపరీక్ష నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో మునుపెన్నడూ లేని విధంగా త్రీ--టైర్ సెక్యూరిటీ, బయోమెట్రిక్ వెరిఫికేషన్, జామర్ల నిఘా నడుమ పరీక్ష జరిగింది. రాష్ట్రం నుంచి 65,790 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 90 శాతం మంది పరీక్షకు హాజరైనట్టు తెలిసింది. రాష్ట్రంలో పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. పరీక్ష రాసిన విద్యార్థులు, సబ్జెక్ట్ నిపుణులు అందించిన సమాచారం ప్రకారం.. మే 3న జరిగిన మొదటి పరీక్షతో పోలిస్తే పునఃపరీక్ష ప్రశ్నాపత్రం కాస్త కఠినంగా, ఎక్కువ సమయం



## ప్రకాష్ రాజ్ అరెస్ట్!

నాన్ బెయిలబుల్ అరెస్ట్ వారెంట్ జారీ

నాలుగు రాష్ట్రాల్లో ఓటు కలిగి ఉండడమే కారణం

**క్రైమ్ మిర్రర్, సెంట్రల్ డెస్క్ :** విలక్షణ నటుడు ప్రకాష్ రాజుకు వరుసగా షాక్ లు తగులుతున్నాయి. తాజాగా ఆయనకు నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ అయ్యింది. కర్ణాటక ధర్మస్థల కేసులో ఇప్పటికే ప్రకాష్ రాజ్ పేరు బయటపడింది.

మిగతా 2,3లో

## భయపడకండి.. అండగా ఉంటాం

అధికారంలోకి వచ్చిన వెంటనే బస్తీవాసులందరికీ పట్టాలు

మూసీని అడ్డుపెట్టుకుని బస్తీని ఖాళీ చేయించేందుకు ప్రభుత్వం కుట్ర


ఎన్ని కుట్రలు చేసినా న్యాయం జరిగే దాకా పోరాడుతాం

హనుమాన్‌నగర్‌వాసులకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భరోసా

బస్తీ బాటకు బ్రహ్మరథం పట్టిన ప్రజలు

ఏడాది తర్వాత అన్నీ మంచి రోజులే..





## ముద్రగడకు దక్కని ఆర్థిక భరోసా!

### అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరిక

జగన్మోహన్ రెడ్డిని ఆశ్రయించిన కుటుంబ సభ్యులు

సరైన స్పందన లేదని రాజకీయ వర్గాల్లో ప్రచారం

**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:** ముద్రగడ పద్మనాభం తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారా? హైదరాబాద్ కార్పొరేట్ ఆసుపత్రిలో చేరారా? ఆయనకు వైద్య సేవలు అందించేందుకు ఆర్థికపరమైన ఇబ్బందులు ఎదురయ్యాయా? కుటుంబ సభ్యులు జగన్మోహన్ రెడ్డిని ఆశ్రయించారా? ఆయన పెద్దగా పట్టించుకోవడం లేదా? ఏపీ పొలిటికల్ సర్కిల్స్లో రోజంతా దీనిపైనే ప్రచారం నడిచింది. ముఖ్యంగా గోదావరి జిల్లాల్లో ఈ వార్త హైలెట్ గా నిలిచింది .

**అనారోగ్యంతో అస్వస్థత..** గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు

- మిగతా 2వ పేజీలో

## ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే..!




ఏపీలో 100% గెలిచే మంత్రులు తొమ్మిది మంది

ఓ సంచలన సర్వేలో వెల్లడి

క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో: ఏపీలో కూటమి అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతోంది. తన రెండేళ్ల పాలన పూర్తి చేసుకుంది కూటమి. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యేలతో పాటు మంత్రుల పనితీరుపై వివిధ మీడియా సంస్థలు సర్వేలు చేశాయి. అందులో భాగంగా ఓ డిజిటల్ మీడియా సంస్థ సీఎం చంద్రబాబు తో పాటు 24 మంది మంత్రులపై చేసిన సర్వేలో ఆసక్తికర ఫలితాలు వచ్చాయి.

2లో



## ఒప్పందానికి రాకపోతే ఖబడ్దార్

హార్మూజ్ జలసంధిని స్వాధీనం చేసుకుంటాం

అక్కడ నౌకలపై సుంకాలు విధిస్తాం

ఇరాన్‌కు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరిక

2లో

## ఏపీలో ‘కాపు’ కాక!

వైసిపి కాపు నేతల ప్రత్యేక భేటీ

ఎవరినో సీఎం చేయమంటూ పవన్ పై పరోక్ష వ్యాఖ్యలు

వైసీపీతో సంబంధంలేని సమావేశం అంటూ ప్రకటన

**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కాపు రాజకీయాన్ని మరింత దూకుడుగా ముందుకు తీసుకెళ్తోంది.





## బిజెపితో సమాజ్ వాది రాజీ!

బెంగాల్, మహారాష్ట్ర పరిణామాలతో మేల్కొన్న అఖిలేష్ యాదవ్

మహిళా రిజర్వేషన్ బిల్లుతో పాటు డి లిమిటేషన్ బిల్లుకు మద్దతు

వచ్చే నెలలో మరోసారి పార్లమెంట్ ముంగిటకు ఆ రెండు బిల్లులు

**క్రైమ్ మిర్రర్, సెంట్రల్ డెస్క్:** భారతీయ జనతా పార్టీ జాతీయస్థాయిలో ఒక వ్యూహం ప్రకారం ముందుకు వెళ్తోంది. 2029 సార్వత్రిక ఎన్నికలపై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టింది. అందుకే కాంగ్రెస్ పార్టీని, ఇండియా కూటమిని నిర్వీర్యం చేయాలని చూస్తోంది.

## ఒప్పందానికి రాకపోతే ఖబడ్దార్

(మొదటి పేజీ తరువాయి)

వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌కు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. తమతో 60 రోజుల్లోగా తుది ఒప్పందం కుదుర్చుకోకపోతే హోర్ముజ్ జలసంధిని స్వాధీనం చేసుకుంటామని, అక్కడ నౌకలపై సుంకాలు విధిస్తామని శనివారం తేల్చిచెప్పారు. ఇటీవల సంతకాలు జరిగిన అవగాహనా ఒప్పందం ప్రకారం.. హోర్ముజ్ జలసంధిని ఇరాన్ బేషరతుగా తెరవాలని, రానున్న 60 రోజుల పాటు ఎలాంటి సుంకాలు లేకుండా నౌకల రాకపోకలకు వీలు కల్పించాలని వెల్లడించారు. "ఒకవేళ అమెరికా--ఇరాన్ మధ్య శాశ్వత ఒప్పందం కుదరని పక్షంలో.. 60 రోజుల గడువు ముగిసిన తర్వాత అమెరికా తరఫున విధిస్తే తప్ప హోర్ముజ్‌లో ఎటువంటి సుంకాలు ఉండవు"అని స్పష్టంచేశారు. ఇరాన్ తమ దారికి రాకపోతే హోర్ముజ్ వారి(ఇరాన్) ఆధీనంలో ఉండదని ట్రంప్ సంకేతాలిచ్చారు. మధ్యప్రాచ్య దేశాలకు సంరక్షణ సేవలు అందించినందుకు ఆ ఖర్చులను హోర్ముజ్‌లో టోల్ ఫీజుల రూపంలో వసూలు చేసుకుంటామని వివరించారు.

**హెజ్‌బొల్లాను అదుపు చేయాలి**

లెబనాన్‌లోని హెజ్‌బొల్లా మిలిటెంట్ గ్రూప్‌ను తక్షణమే అదుపు చేయాలని ఇరాన్‌కు ట్రంప్ తేల్చిచెప్పారు. లేకపోతే ఇరాన్‌పై మళ్లీ సైనిక చర్యకు దిగుతామని హెచ్చరించారు. ఈ మేరకు ఆదివారం ట్రూత్ సోషల్‌లో పోస్టుచేశారు. స్విట్జర్లాండ్‌లో అమెరికా--ఇరాన్ చర్చలు ప్రారంభమైన కొద్ది నిమిషాలకే ట్రంప్ ఈ హెచ్చరికలు చేయడం గమనార్హం. "ఇరాన్ అండదండలతో లెబనాన్‌లో ఇబ్బందులు సృష్టిస్తున్న మిలిటెంట్ గ్రూప్‌లను ఇరాన్ ప్రభుత్వం వెంటనే అదుపు చేయాలి. వారు(ఇరాన్) అందుకు అంగీకరించకపోతే గతవారం చేసినట్లే ఈసారి మరింత తీవ్రంగా ఇరాన్‌పై దాడి చేస్తాం" అని ట్రంప్ తేల్చిచెప్పారు.

# ప్రకాష్ రాజ్ అరెస్ట్!

ధర్మస్థల ఆస్తులకు సంబంధించి అంతర్జాతీయ కుట్రలో ప్రకాష్ రాజ్ ఒక భాగస్తుడు అంటూ.. ఈ కేసులో కీలకమైన వ్యక్తి చిన్నయ్య కోర్టులో స్పష్టం చేశారు. దీనిపై మీడియా ముందుకు వచ్చి ప్రకాష్ రాజ్ వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. ఇంతలోనే మరో కేసులో ఆయనకు నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ కావడం విశేషం.

**ఇప్పటికే రెండుసార్లు..:** నటుడు ప్రకాష్ రాజ్ కు నాలుగు రాష్ట్రాల్లో ఓటుకు సంబంధించి ఐడి కార్డు ఉంది. అయితే ఇది నేరమని.. బాధ్యతాయుతమైన వ్యక్తి ఇలా నాలుగు రాష్ట్రాల్లో ఓటు హక్కు పొందడం నేరమని దిలీప్ కుమార్ అనే వ్యక్తి బెంగళూరులోని ఓ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ప్రకాష్ రాజ్ కు కర్ణాటక, తమిళనాడు, ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఓటరు ఐడి కార్డులు ఉన్నాయని ఆ పిటీషన్ లో పేర్కొన్నారు. ఆయనపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కేసు విచారణ చేపట్టిన బెంగళూరు మెజిస్ట్రేట్ కోర్టు విచారణకు హాజరుకావాలని ప్రకాష్ రాజ్ ను ఆదేశించింది. ఆయన నిరాకరించడంతో రెండుసార్లు నాన్బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. అయినా సరే ప్రకాష్ రాజ్ పెడచెవిన పెట్టారు. అందుకే ఈరోజు మూడోసారి ఆయనపై నాన్బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. అయితే ఈసారి కఠిన నిబంధనలతో ఈ వారెంట్ జారీ అయింది. అందుకే ప్రకాష్ రాజ్ కు ఏ క్షణం అయినా అరెస్టు చేసే అవకాశం ఉంది. న్యాయవాదుల ద్వారా ఆయన ప్రయత్నించకపోతే ముప్పు తప్పదు.

**వివాదాస్పద ముద్ర..:** సమకాలీన రాజకీయ అంశాలపై సంచలన కామెంట్స్ చేస్తూ ఉంటారు ప్రకాష్ రాజ్. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల రాజకీయాలపై స్పందిస్తుంటారు. జాతీయస్థాయిలో బిజెపి వైఖరిని ఎండగడుతుంటారు. ఈ క్రమంలో ప్రకాష్ రాజ్ పై వివాదాస్పద ముద్ర ఉంది. అయితే కర్ణాటక ధర్మస్థల విషయంలో ఒక కుట్ర దారుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. అవి చాలవు అన్నట్టు.. ఇప్పుడు నాన్ బెయిలబుల్ అరెస్ట్ వారెంట్ జారీ కావడం ఆందోళన కలిగిస్తోంది. అయితే ప్రకాష్ రాజ్ న్యాయపరంగా వెళ్లి అరెస్టు నుంచి తప్పించుకుంటారా? లేదా అన్నది చూడాలి.

# బిజెపితో సమాజ్ వాది రాజీ!

ఇప్పటికే బెంగాల్లో మమతా బెనర్జీ నేతృత్వంలో తృణమూల్ కాంగ్రెస్ పార్టీని అస్తవ్యస్తం చేసింది. అడ్డగోలుగా చీల్చేసింది. తర్వాత మహారాష్ట్రలో ఉద్ధవ్ శివసేనను సైతం ఇబ్బంది పెట్టింది. మరోవైపు శరద్ పవర్ ఎన్సీపీని సైతం చీల్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఇదంతా మహిళా రిజర్వేషన్ బిల్లుతో పాటు డీలిమిటేషన్ బిల్లు ఆమోదానికి అని స్పష్టమవుతోంది.

**జై కొట్టిన అఖిలేష్..**

భారతీయ జనతా పార్టీ తదుపరి లక్ష్యం ఏంటంటే ఉత్తరప్రదేశ్ సమాజ్వాది పార్టీ అని తెలుస్తోంది. అయితే ఇప్పటికే డిలిమిటేషన్కు జై కొట్టారు అఖిలేష్ యాదవ్. దీంతో ఆయన జోలికి బిజెపి వెళ్లే అవకాశం లేదు. ఇండియా కూటమిలో అతిపెద్ద రెండో పార్టీ అఖిలేష్ యాదవ్ నేతృత్వంలోని సమాజ్వాది పార్టీ. ఆ పార్టీకి 37 మంది లోక్సభ సభ్యులు ఉన్నారు. అయితే బిజెపి నుంచి ఎదురయ్యే ఈ ప్రమాదాన్ని ముందుగానే గుర్తించారు అఖిలేష్ యాదవ్. అందుకే నియోజకవర్గాల పునర్విభజన బిల్లుకు తాము మద్దతు ఇస్తామని బాహాటంగానే ప్రకటించారు అఖిలేష్ యాదవ్.



**ఆ బిల్లు వీగిపోవడంతో..**

గత నెలలోనే పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లుతోపాటు డీ లిమిటేషన్ బిల్లును పెట్టారు. నియోజకవర్గాల పునర్విభజన బిల్లుతో ఏ రాష్ట్రానికి కూడా అన్యాయం జరగదని కేంద్ర ప్రభుత్వం చెప్పింది. అయినా సరే కాంగ్రెస్ మిత్రపక్ష పార్టీలు అంగీకరించలేదు. మూడింట రెండు వంతుల సభ్యులు బిజెపితో పాటు ఎన్డీఏకు లేకపోవడంతో మహిళా రిజర్వేషన్ బిల్లు వీగిపోయింది. దీంతో పునర్విభజన బిల్లును సైతం వెనక్కి తీసుకుంది కేంద్ర ప్రభుత్వం. ఈ పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వానికి ఇదో సవాలుగా మారింది. అందుకే ఆపరేషన్ లోక్సభ సభ్యులు అన్నట్టు బిజెపి ప్రయత్నాలు మొదలు పెట్టింది. అందులో కొంత వరకు సక్సెస్ అయ్యింది కూడా. పశ్చిమ బెంగాల్ లో మమతా బెనర్జీ పార్టీ 29 మంది ఎంపీలను గెలుచుకుంటే.. అందులో 20 మందికి పైగా వేరు శిబిరం పెట్టి ఎన్డీఏకు మద్దతు తెలిపారు. మహారాష్ట్రలో సైతం ఎన్డీఏకు ఏకపక్షంగా ఎంపీలు మద్దతు తెలుపుతున్నారు. దీంతో వచ్చే నెలలోనే మరోసారి మహిళా రిజర్వేషన్ బిల్లుతో పాటు డి లిమిటేషన్ బిల్లు పెట్టేందుకు కేంద్రం నిర్ణయం తీసుకుంది. అయితే బెంగాల్ తో పాటు మహారాష్ట్రలో జరిగిన పరిణామాలతో అఖిలేష్ యాదవ్ బిజెపితో రాజీ కుదుర్చుకున్నట్లు తెలుస్తోంది. ఆ రెండు బిల్లులకు మద్దతు ఇస్తానని చెప్పడంతో బిజెపి సమాజ్వాది పార్టీ జోలికి వెళ్లే పరిస్థితి లేదు. చూడాలి మరి ఏం జరుగుతుందో..

# ఏపీలో 'కాపు' కాక!

తోట త్రిమూర్తులు ఆధ్వర్యంలో వైసీపీ కాపు నేతలంతా ఒకచోట చేరారు. సీనియర్ నేత బొత్స సత్యనారాయణ లాంటి వారు కూడా దీనికి హాజరయ్యారు. వైసిపి హై కమాండ్ కు దీంతో సంబంధం లేదని ప్రకటించి.. ఆత్మీయంగా కలుసుకున్నాం తప్ప మరొకటి కాదని.. ఎవరినో సీఎం చేసేందుకు కాపులు సిద్ధంగా లేరని చెప్పడం ద్వారా... పవన్ కళ్యాణ్ కు వ్యతిరేకంగా ఈ కాపుల సభ అని తేల్చేశారు. మున్ముందు రాష్ట్ర వ్యాప్తంగా ఈ కాపుల సభలు నిర్వహిస్తామని ప్రకటించారు.

**ప్రత్యేక అజెండాతో..:** ఒక ప్రత్యేక అజెండాతో ఈ కాపు సమావేశాలు నిర్వహిస్తున్నట్లు అర్థం అవుతోంది. కాపులంతా పవన్ కళ్యాణ్ వెంట ఉన్నారని.. ఆ వర్గంలో చీలిక తేవడం ద్వారా రాజకీయ లబ్ధి పొందాలన్నది ప్రణాళికగా తెలుస్తోంది. 2024 ఎన్నికల ముందు కూడా పవన్ కళ్యాణ్ కు వ్యతిరేకంగా అప్పట్లో వైసిపి కాపుమంత్రులు, ఎమ్మెల్యేలు ఏకతాటిపైకి వచ్చారు. ప్రత్యేకంగా భేటీ అయ్యారు. కానీ అప్పట్లో అది వర్కౌట్ కాలేదు. అయితే ఇప్పుడు అందులో 20 శాతం వర్కౌట్ అయినా.. కూటమిని ఇబ్బందుల్లో పెట్టవచ్చు అనేది జగన్మోహన్ రెడ్డి ఆలోచనగా అర్థం అవుతుంది. అయితే వైసిపి కాపు నేతలంతా ఒకచోటకు చేరి.. పార్టీకి సంబంధం లేదని చెప్పడం మాత్రం హాస్యాస్పదంగా ఉంది.

**ఆ నేతల మూల్యం..:** జగన్మోహన్ రెడ్డి కాపుల విషయంలో ఒక ప్రత్యేక ఆలోచనతో వెళుతున్నట్లు అర్థం అవుతుంది. కాపుల కళ్ళను కాపుల వేళ్ళతోనే పొడవాలన్న ఫార్ములాను ఆయన అనుసరిస్తున్నారు. అందుకు తోట త్రిమూర్తులు, బొత్స సత్యనారాయణ లాంటి వారిని ప్రయోగిస్తున్నారు. వాస్తవానికి బొత్స ఉమ్మడి రాష్ట్రంలోనే మంచి నాయకుడిగా గుర్తింపు పొందారు. అన్ని వర్గాలకు ఆయనకు మంచి సంబంధాలు ఉన్నాయి. అటువంటి నేతపై కాపు ముద్ర వేసి రాజకీయ లబ్ధి పొందాలన్నది జగన్మోహన్ రెడ్డి ఆలోచన. అయితే బొత్స ఒక్కడు మాత్రమే కాదు. వైసీపీలో సీనియర్ కాపు నేతలంతా ఇప్పుడు రాజకీయంగా ఇబ్బందులు పడక తప్పదు. ఈ కాపు అజెండా పార్టీకి ప్రయోజనం చేకూర్చవచ్చు కానీ.. ఇలా ప్రత్యేక శిబిరాలు నిర్వహించే నాయకుల పట్ల ఇతర సామాజిక వర్గంలో భిన్న వైఖరి ఏర్పడుతుంది. అయితే జగన్మోహన్ రెడ్డికి కూడా కావాల్సింది అదే. ఆయన కాపు సామాజిక వర్గం నేతలను ఎలా వాడుకోవాలో అలా వాడుకుంటారు. తరువాత పట్టించుకోరు అనే విమర్శ ఉంది. అయినా సరే కాపు నేతలు గుణపాఠం నేర్చుకోవడం లేదు.

# ముద్రగడకు దక్కని ఆర్థిక భరోసా!

(మొదటి పేజీ తరువాయి)

ముద్రగడ. గతంలో శ్వాస సంబంధిత వ్యాధితో బాధపడటంతో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. అప్పట్లో జగన్మోహన్ రెడ్డి చొరవతో ప్రత్యేక విమానంలో హైదరాబాద్ తరలించినట్లు వార్తలు వచ్చాయి. తరువాత ముద్రగడ పద్మనాభం కోలుకొని జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీలో కూడా యాక్టివ్ అయ్యారు. అయితే ఆయన ఉన్నట్టుండి మరోసారి తీవ్ర అస్వస్థతకు గురైనట్లు తెలుస్తోంది. కుటుంబ సభ్యులు హైదరాబాదులోని యశోద ఆసుపత్రిలో చేర్పించారని.. అక్కడ వైద్య ఖర్చులు అధికం కావడంతో వెంటనే మరో చిన్న ఆసుపత్రికి మార్చారని ఒక ప్రచారం జోరుగా సాగుతోంది. అయితే ఆర్థిక భరోసా కోసం జగన్మోహన్ రెడ్డిని కుటుంబ సభ్యులు ఆశ్రయిస్తే.. అనుకూలమైన రెస్పాన్స్ రాలేదని గోదావరి జిల్లాల్లో ఒక టాక్ నడుస్తోంది.

**జగన్ అనుకూల వైఖరి..**

ముద్రగడ పద్మనాభం సాయంతోనే 2019లో జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చారు అనేది ఒక విశ్లేషణ. 2014లో తెలుగుదేశం అధికారంలోకి వచ్చింది. చంద్రబాబు హామీ ఇచ్చిన మాదిరిగా కాపు రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ముద్రగడ ఆందోళన బాట పట్టారు. ఉద్యమాన్ని పతాక స్థాయికి తీసుకెళ్లగలిగారు. అందులో భాగంగా తుని విధ్వంస ఘటన చోటు చేసుకోవడంతో కాపులు చంద్రబాబు సర్కార్ కు వ్యతిరేకమయ్యారు. జగన్మోహన్ రెడ్డికి అనుకూలంగా మారారు. అయితే జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇదే ముద్రగడ.. తన కాపు రిజర్వేషన్ ఉద్యమాన్ని నిలిపివేశారు. తద్వారా జగన్మోహన్ రెడ్డి రాజకీయ ప్రయోజనాలకే ముద్రగడ ఉద్యమం చేపట్టారు అన్న విమర్శను మూటగట్టుకున్నారు.

**రాజకీయంగా దక్కని ప్రయోజనాలు..**

జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత ముద్రగడకు ఎటువంటి రాజకీయ ప్రయోజనాలు సైతం చేకూరలేదు. 2024 ఎన్నికల ముందు కుమారుడి రాజకీయ భవిష్యత్తు కోసం వైసీపీలో చేరారు. చంద్రబాబుతో పాటు పవన్ కళ్యాణ్ పై ఒక అస్త్రంగా ముద్రగడను వాడుకున్నారు జగన్మోహన్ రెడ్డి. అయితే ఎన్నికల ఫలితాల తర్వాత జరిగిన పరిణామాలతో రాజకీయాలకు దూరం కావాలని భావించారు ముద్రగడ. ఇంతలోనే అనారోగ్య పరిస్థితులు దారితీసాయి. వైద్యం చేసుకునేందుకు కూడా ఆర్థిక ఇబ్బందులు ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి పట్టించుకోవడంలేదని ఆయన అనుచరులు సైతం బాధపడుతున్నారని గోదావరి పొలిటికల్ సర్కిల్లో ప్రచారం అయితే జరుగుతుంది. మరి అందులో వాస్తవం ఎంత ఉందో చూడాలి.

# 'నీట్' కఠినమే

తీసుకునేలా (లెంగ్తీగా) ఉంది. రద్దైన నీట్ పరీక్షతో పోలిస్తే పునఃపరీక్షలో బయాలజీ విభాగం సులభంగానే ఉందని విద్యార్థులు అభిప్రాయపడ్డారు. ప్రశ్నలన్నీ నేరుగా ఎన్‌సీఈఆర్టీ పుస్తకాల నుంచే అడిగినట్టు తెలిపారు. కొన్ని అధ్యాయాల నుంచి అసలు ప్రశ్నలే లేవని, అధ్యాయాల పరంగా సమతుల్యత కొరవడిందని సబ్జెక్ట్ నిపుణులు చెబుతున్నారు. స్టేట్‌మెంట్,మల్టిపుల్ ఛాయిస్ జతపరచడం వంటి ప్రశ్నలు ఎక్కువగా ఉండటంతో విద్యార్థులు సమయం ఎక్కువ కేటాయించాల్సి వచ్చినట్టు తెలిపారు. గత పరీక్షలతో పోలిస్తే కెమిస్ట్రీ, ఫిజిక్స్ కొంత కఠినంగానే ఉన్నట్టు సబ్జెక్ట్ నిపుణులు వెల్లడించారు. ముఖ్యంగా ఫిజిక్స్ గత రెండు పరీక్షలతో పోలిస్తే చాలా మారిపోయినట్టు పేర్కొన్నారు. గతంలో మోడరన్ ఫిజిక్స్, సెమీకండక్టర్ నుంచి నేరుగా సిద్ధాంతపరమైన ప్రశ్నలు రాగా, ఈసారి సీన్ రివర్స్ అయింది. జేఈఈ మెయిన్ స్థాయి క్లిష్టత ఫిజిక్స్‌లో ఉందని వెల్లడైంది. మెకానిక్స్ నుంచి వచ్చిన ప్రశ్నలు జేఈఈ మెయిన్ స్థాయిని తాకగా, ఎలక్ట్రోస్టాటిక్స్, కరెంట్ ఎలక్ట్రిసిటీ విభాగాల్లో డయాగ్రామ్స్ ఇచ్చి, అందులో రెండు మూడు సూత్రాలు ప్రయోగించి రాసేటట్లు ప్రశ్నలను క్లిష్టతరం చేశారు. దీంతో ఒక్క ఫిజిక్స్ విభాగానికి గంటన్నర, ఆపైన కేటాయించాల్సి వచ్చిందని విద్యార్థులందరు చెప్పారు. ఈసారి స్కోర్, మెరిట్ ర్యాంకులను ఫిజిక్స్ శాసిస్తుందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ఇక కెమిస్ట్రీలో ప్రశ్నలన్నీ ఎన్‌సీఈఆర్టీ నుంచి వచ్చాయి. ఫిజికల్ కెమిస్ట్రీలో లెక్కలన్నీ నేరుగా ఫార్ములా ఆధారంగానే ఉన్నాయి.

# ఢిల్లీలో సీఎం రేవంత్‌రెడ్డి

రెండు రోజుల పాటు ఇక్కడే ఉండి కేంద్ర మంత్రులతో కీలక చర్చలు జరపనున్నారు. హైదరాబాద్ మెట్రో ఫేజ్--2 విస్తరణ, పెండింగ్ రైల్వే ప్రాజెక్టులపై కేంద్రంతో నేరుగా తేల్చుకోవాలని ఆయన భావిస్తున్నారు. మెట్రో రైలు పెండింగ్ అంశాలను పరిష్కరించేందుకు కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో సమావేశం ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి రేవంత్ ఇప్పటికే లేఖ రాసిన విషయం తెలిసిందే.'ఈ నెల 22, 23 తేదీల్లో నేను ఢిల్లీలోనే అందుబాటులో ఉంటాను. మీరు చొరవ తీసుకుని రైల్వే మంత్రితో సమావేశం ఏర్పాటు చేయండి'అని రేవంత్ లేఖలో కోరారు. అలాగే, రాయదుర్గంలో ఎస్‌బీఐ భూమి వేలం వివాదానికి సంబంధించి రేవంత్ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిసే అవకాశం ఉంది. ఈ భేటీలో ఎస్‌బీఐ చైర్మన్‌పై ఆయన ఫిర్యాదు చేసే అవకాశం ఉంది. ప్రభుత్వపరమైన పనులతోపాటు, రాష్ట్ర రాజకీయాలపైనా సీఎం దృష్టి సారించనున్నారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీలను కలవనున్నట్లు తెలుస్తోంది. మంత్రివర్గ విస్తరణ, పార్టీ రాజకీయ పరిణామాలపై వారితో చర్చించే అవకాశం ఉంది.

# భయపడకండి.. అండగా ఉంటాం

హనుమాన్‌నగర్ ప్రజలు మరో ఏడాది పాటు తమ ఇండ్లను కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి కాపాడుకుంటే అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని..అప్పుడు బస్తీవాసులందరికీ ఇండ్ల పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చారు. 60 ఏండ్ల నుంచి నివాసముంటున్న పేదల ఇండ్లను ఖాళీ చేయిస్తామంటే చూస్తూ ఊరుకోబమని అన్నారు. హనుమాన్ నగర్ ప్రజలకు నోటీసులు ఇస్తే.. 60 ఏండ్ల నుంచి నివసిస్తున్న ప్రజలను ఎలా ఖాళీ చేయిస్తారని కోర్టు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తుందని తెలిసే నోటీసులు ఇవ్వలేదని చెప్పారు.

# ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే..!

(మొదటి పేజీ తరువాయి)

ప్రధానంగా ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే మంత్రుల్లో ఎంతమంది గెలుస్తారు? 100% గెలిచేవారు అనే అంశాలపై సర్వే కొనసాగింది. అయితే 9మంది మంత్రులు వందకు వంద శాతం గెలుస్తారని తేలడం విశేషం.

- ప్రధానంగా సీఎం చంద్రబాబు కచ్చితంగా మరోసారి గెలుస్తారని ఈ సర్వేలో తేలింది. కుప్పం నియోజకవర్గం నుంచి వరుసగా గెలుస్తూ వస్తున్నారు చంద్రబాబు. 2019 ఎన్నికల్లో గెలిచిన వైసిపి వై నాట్ కుప్పం అంటూ హడావిడి చేసింది. అయినా సరే కుప్పం నియోజకవర్గ ప్రజలు చంద్రబాబును గెలిపించారు. ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగినా.. చంద్రబాబుది అక్కడ విజయం అని తేలడం విశేషం.
- మరోవైపు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సైతం మరోసారి పిఠాపురం నుంచి సునాయాసంగా గెలుస్తారని ఈ సర్వే తేల్చింది. మొన్నటి ఎన్నికల్లో అక్కడ 70 వేలకు పైగా మెజారిటీతో గెలిచారు పవన్ కళ్యాణ్. ఈసారి కూడా గణనీయంగా అభివృద్ధి చేస్తుండడంతో అక్కడి ప్రజలు పవన్ వైపే మొగ్గ చూపుతున్నారు. టిడిపి వర్మతో ఉన్న విభేదాలు సరి చేసుకుంటే భారీ మెజారిటీ దిశగా ముందుకు వెళ్తారు అన్నది ఈ సర్వేలో ప్రజలు తేల్చిన అంశం.
- మంగళగిరి నుంచి నారా లోకేష్ గెలుపు కూడా తథ్యం అని ఈ సర్వే తేల్చింది. 2019లో మంత్రిగా ఉంటూ ఓడిపోయారు లోకేష్. అయినా సరే మంగళగిరి నియోజకవర్గాన్ని విడిచిపెట్టలేదు. సొంత డబ్బులతో అభివృద్ధి చేశారు. దానిని నియోజకవర్గ ప్రజలు గుర్తించి మొన్నటి ఎన్నికల్లో గెలిపించారు. ఇప్పుడు కూడా అభివృద్ధి మంత్రంతో ఆకట్టుకుంటున్నారు లోకేష్.. అందుకే మరోసారి లోకేష్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారు మంగళగిరి ప్రజలు.
- టెక్కలి నుంచి మంత్రి కింజరాపు అచ్చం నాయుడు మరోసారి గెలుస్తారని ఈ సర్వే తేల్చింది. ఇక్కడ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి సరైన నాయకత్వం లేదు. టిడిపికి ప్రధానంగా కలిసి వచ్చే అంశం కూడా అదే. పైగా హిజ్రా ఫ్యామిలీకి మంచి పట్టు ఉంది ఈ నియోజకవర్గంలో. భారీగా అభివృద్ధి పనులు చేస్తుండటంతో ప్రజలు కూడా కింజరాపు కుటుంబం వైపే నిలుస్తున్నారు.
- మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మరోసారి గెలుస్తారని ఈ సర్వే తేల్చింది. తొలిసారిగా ఎమ్మెల్యేగా పోటీ చేసిన కొండపల్లి శ్రీనివాస్ గజపతినగరం నుంచి గెలిచారు. అసెంబ్లీలో అడుగుపెట్టారు. మంత్రిగా ఎంపికై జాక్పాట్ కొట్టేశారు. అయితే క్లీన్ ఇమేజ్ ఉండడంతో పాటు విద్యాధికుడు కావడం ఆయనకు కలిసి వచ్చే అంశం.
- మంత్రి నిమ్మల రామానాయుడు మరోసారి విజయం సాధిస్తారని ఈ సర్వే తేల్చి చెప్పింది. ఎందుకంటే ఆయన ప్రజలతో మమేకమయ్యే తీరు ప్రత్యేకంగా ఉంటుంది. పాలకొల్లు నియోజకవర్గం టిడిపికి కంచుకోట. ఆ పార్టీ ఆవిర్భావం నుంచి ఒక్కసారి మాత్రమే అక్కడ ఓడిపోయింది. వైసీపీకి సరైన నాయకత్వం లేకపోవడంతో ఇక్కడ నిమ్మల రామానాయుడు ఏకపక్షంగా గెలుస్తారని తేలింది.
- గోదావరి జిల్లాలకు చెందిన మంత్రి కందుల దుర్గేష్ నిడదవోలు నుంచి మరోసారి గెలవడం ఖాయమని తేలిపోయింది. అక్కడ వైసీపీకి సరైన నాయకత్వం లేదు. కూటమి పటిష్ట స్థితిలో ఉంది. అందుకే దుర్గేష్ మరోసారి గెలుస్తారని ఈ సర్వే తేల్చింది.
- మంత్రి అనగానే సత్యప్రసాద్ గెలుపు ఖాయం అని ఈ సర్వే తేల్చింది. రేపల్లె నుంచి వరుసగా గెలుస్తూ వస్తున్నారు సత్య ప్రసాద్. ఇక్కడ వైసిపి రకరకాల ప్రయోగాలు చేసింది కానీ వర్కౌట్ కాలేదు. తిరుగులేని నేతగా సత్యప్రసాద్ ఎదిగారు. ప్రజలతో మమేకమై పనిచేస్తున్నారు. అందుకే నియోజకవర్గ ప్రజలు మరోసారి ఛాన్స్ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారు.
- మంత్రి రవికుమార్ అద్దంకి నుంచి మరోసారి గెలవడం ఖాయమని తేలిపోయింది. ఆయన వరుస విజయాలతో దూసుకుపోయారు. ఆయన ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీ తరఫున ఆయన గెలవడం ఖాయం. గొట్టిపాటి రవికుమార్ కు ప్రత్యేక ఇమేజ్ కూడా ఉంది. ఇక్కడ వైసిపి రకరకాల ప్రయోగాలు చేపడుతోంది. కానీ అవేవీ ప్రజల్లో విశ్వాసం నింపేవి కావు అని ఈ సర్వేలో తేలిపోయింది.

# ప్రతి ఒక్కరూ యోగ చేయాలి హర్ ఘర్ ధ్యాన్, జీవించడం ఒక కళ

## ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ టీచర్ పల్లపు బుద్ధుడు.





**చిట్యాల క్రైమ్ మిర్రర్:** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ టీచర్ పల్లపు బుద్ధుడు ఆధ్వర్యంలో చిట్యాల మండలం ఊరుమడ్ల గ్రామంలో రైతు వేదిక వద్ద యోగ మెడిటేషన్ కార్యక్రమాలు చేయడం జరిగింది. గ్రామ ప్రజలతో యువకులతో, విద్యార్థులతో యోగా ఆసనాలు వేయించి మెడిటేషన్ కార్యక్రమాలు చేయించారు. యోగా దినోత్సవ సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నందుకు శిక్షకులు, విద్యార్థులు అందరూ ఎంతో సంతోషాన్ని ఆనందాన్ని వ్యక్తం చేశారు ఇలాంటి కార్యక్రమాలు ప్రతినిత్యం చేయాలి అని కొనియాడారు. ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ కోర్సు ఒత్తిడిని పారదోలి, ఆచరణాత్మక చర్యలకు వీలు కల్పిస్తూ, మన ఆరోగ్యాన్ని మరియు జీవశక్తిని పెంపొందిస్తుంది. దీనివల్ల మీరు యోగా యొక్క ప్రాచీన ఆచరణాలు ధ్యానం మరియు ఉచ్ఛ్వాస నిశ్వాసాలను చక్కగా పొందుతారు. జీవితం ఆనందదాయకంగా ఉండాలంటే సుదర్శన క్రియ చేయాలి. సుదర్శన క్రియ ప్రయోజనాలు శారీరక మరియు మానసిక బలహీనత నుండి విముక్తి చెందుతారు. వ్యక్తిగత సంబంధాలను పెంపొందించుకుంటారు, రక్తపోటు మధుమోహాశీ, ఉబ్బసం వంటి మొదలగు వాటిని అరికట్టవచ్చు, ఎన్నో ఒత్తిడి వల్ల వచ్చే వ్యాధులను అరికట్టవచ్చు అని ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ టీచర్ పల్లపు బుద్ధుడు అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ టీచర్ నల్గొండ జిల్లా కోఆర్డినేటర్ పల్లపు బుద్ధుడు శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి ఊరుమడ్ల గ్రామపంచాయతీ వార్డు సభ్యులు పాకాల దినేష్, మేడబోయిన స్వాతి శ్రీనివాస్ యాదవ్, గంగాపురం రాము,ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ మర్రి రమేష్, పాకాల సత్యనారాయణ, గంగాపురం వెంకన్న, వస్కుల శంకర్, ఉయ్యాల మల్లేష్, వావిళ్ళ మహేష్, మాధగోని నరేష్ గౌడ్, యువజన నాయకులు జన్నపాల రాము, రూపని రవి, పల్లపు శివ, పల్లపు సాయి, స్వామి, నరేష్, శ్రీను, లింగస్వామి, వెంకటేష్, సైదులు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి అంకితభావంతో సేవలందిస్తున్న పూలపెల్లి సోంరెడ్డి



**ఆత్మకూరు(ఎం),జూన్21/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం అడ్డగూడూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పూలపెల్లి సోంరెడ్డి పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. గ్రామ స్థాయి నుంచి పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ, ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కన్నీబొయినా నరసింహ యాదవ్ మాట్లాడుతూ సోంరెడ్డి పార్టీ పట్ల అంకితభావంతో పనిచేస్తూ కార్యకర్తలకు ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. గ్రామ ప్రజలతో సన్నిహితంగా ఉంటూ వారి సమస్యలను తెలుసుకొని, వాటి పరిష్కారం కోసం నిరంతరం ప్రయత్నిస్తున్నారని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో పూల పెల్లి సోంరెడ్డి పాత్ర విశేషమని,పార్టీ బలోపేతానికి ఆయన చేస్తున్న సేవలు అభినందనీయమని నాయకులు పేర్కొన్నారు. "పదవులు శాశ్వతం కావు కానీ ప్రజల కోసం చేసిన సేవ శాశ్వతంగా నిలిచిపోతుంది. అలాంటి సేవా మార్గంలో నడుస్తున్న నాయకుడు పూలపెల్లి సోంరెడ్డి అని అన్నారు.

# రాజయోగము ద్వారానే "విశ్వ పరివర్తన"

## బ్రహ్మకుమారీస్ సెంటర్లో ఉచిత "రాజయోగ" శిక్షణ.. బ్రహ్మకుమారీ చంద్రావతి




**ఆత్మకూరు(ఎం),జూన్21/క్రైమ్ మిర్రర్:** నరుని నారాయణునిగా, నారీని శ్రీ మహాలక్ష్మిగా మార్చడమే బ్రహ్మకుమారీల ఏకైక లక్ష్యమని, పునర్జన్మల కారణంగా మానవుడు కోల్పోయిన దైవీ గుణాలను తిరిగి పొందడం, తమోగుణి కలియుగాన్ని సతోగుణి స్వర్ణిమ యుగంగా మార్చడం కేవలం రాజయోగాభ్యాసం ద్వారా మాత్రమే సాధ్యమౌతుందని బ్రహ్మ కుమారీస్ భువనగిరి ఇంచార్జ్ చంద్రావతి దాదీ అన్నారు. ప్రజాపిత బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం, వాసవి క్లబ్ భువనగిరి శాఖల సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ఇంటర్నేషనల్ యోగ దినోత్సవాన్ని స్థానిక హౌసింగ్ బోర్డ్ కాలనీలో గల బ్రహ్మకుమారీస్ సెంటర్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానవులు మాధవులుగా మారే రోజు త్వరలోనే రానుందని తెలిపారు. స్వర్ణిమ భారతదేశంలోని మౌంట్ అబూ కేంద్రంగా పనిచేస్తున్న బ్రహ్మకుమారీస్ సంస్థ విశ్వంలోని రెండు వందల దేశాలకు పైగా విస్తరించిందని తెలిపారు. విశ్వాత్మలందరూ పరంపిత శివ పరమాత్మ సంతానమని, ఆత్మిక స్వరూపంలో అందరూ సోదరీ సోదరులను తెలిపారు. పవిత్రత సుఖశాంతులకు జనని అని తెలిపారు. బ్రహ్మచర్యం, పవిత్రత ఆధారంగా విశ్వ పరివర్తనకై బ్రహ్మకుమారీలు గత 90 సంవత్సరాలుగా "అవినాశి రుద్రగీతా జ్ఞానయజ్ఞం" ను నిర్వహిస్తున్నారు అని తెలిపారు. బ్రహ్మ కుమార్ రామేశ్వర్ బాయ్ మాట్లాడుతూ ఆత్మ పరమాత్మల సంబంధాన్ని అనుభవం చేసుకోవడమే రాజయోగమని తెలిపారు. అన్ని యోగాల్లోకెల్లా రాజయోగం సర్వ శ్రేష్టమైనదని తెలిపారు. రాజయోగ అభ్యాసం చేయాలనుకునే వారికి స్థానిక బ్రహ్మకుమారీ సెంటర్లో ఉచితంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వాసవి క్లబ్ అధ్యక్షులు లక్ష్మయ్య మాట్లాడుతూ బ్రహ్మకుమారీ సంస్థతో కలిసి యోగ డే నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. మానసిక ఆరోగ్యానికి రాజయోగం, శారీరక ఆరోగ్యానికి యోగాసనాలు, ప్రాణాయామాలు అవసరమని తెలిపారు. అనంతరం పలు రకాల తేలికపాటి వ్యాయామాలు, యోగాసనాలు, ఎక్సర్సైజులు చేశారు. ఈ కార్యక్రమంలో వాత్సల్య ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్, రిటైర్డ్ ఎమ్మార్వో కోమటిరెడ్డి మోహన్ రెడ్డి, బికె జహంగీర్ కుమార్, బికె ప్రేమలత, బికె లావణ్య, బికె రాధమ్మ, బికె సుశీల,తదితరులు పాల్గొన్నారు.

## మల్లాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



**ఆత్మకూరు(ఎం),జూన్21/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మల్లాపూర్ గ్రామంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. గ్రామానికి చెందిన నక్క మహేష్ -- మధుశ్రీ దంపతులకు ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇంటిని ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులకు పట్టుబట్టలు, యాట పొట్టేలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికారు. కొత్త ఇంటిలో అడుగుపెడుతున్న కుటుంబ సభ్యులకు సుఖశాంతులు, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షిస్తూ ఆయన ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య గారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తోందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రభుత్వం నిరుపేదలకు గౌరవప్రదమైన జీవనం కల్పించేందుకు కట్టుబడి ఉందని తెలిపారు. పేద కుటుంబాలు అద్దె ఇళ్లలో, తాత్కాలిక గృహాల్లో ఇబ్బందులు పడకుండా శాశ్వత గృహాలను అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందన్నారు. ఆలేరు నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల అమలులో విశేష పురోగతి సాధించామని, రాష్ట్రవ్యాప్తంగా ఆలేరు నియోజకవర్గం మొదటి స్థానంలో నిలవడం గర్వకారణమని పేర్కొన్నారు. ఇందుకు ప్రజల సహకారం, అధికారుల సమన్వయం, ప్రభుత్వ సంకల్పమే కారణమన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు గృహ నిర్మాణానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రతి కుటుంబం సొంత ఇంటిలో ఆనందంగా జీవించే రోజులు తీసుకుంావడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, పేదల అభ్యున్నతి కోసం మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్‌సైట్‌కు
కంటెంట్ రైటర్లు కావలెను
సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్‌డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.

స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.

క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.

సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.

తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.

సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.

ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.

9393929595




## పాపమ్మ కు నివాళులర్పించిన దైద రవీందర్

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలంచిన్నకపర్తి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు శిరస్సు ఈద్దయ్యసతీమణి శిరస్సు పాపమ్మ మృతి చెందడంతో వారి మృతదేహానికి పూలమాలవేసి నివాళు లర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి అంతిమయాత్రలు పాల్గొన్న దైద రవీందర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీప్రధాన కార్యదర్శిఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బోయపల్లి వెంకన్న గౌడ్ ఉపాధ్యక్షులు నందిపాటి మహేష్ నాలుగో వార్డ్ మెంబర్ తిరుమల దయాకర్ ఎస్ఎస్పిఎల్ అధ్యక్షులు సుక్క గణేష్ కాంగ్రెస్ పార్టీ శ్రీ నియర్ నాయకులు బోయపల్లి స్వామి రుద్రవరం శీను వరికుప్పల వెంకన్న రుద్రవరపు లింగస్వామి మరియు తదితరులు పాల్గొన్నారు

## మేడి స్వామికి ప్రతిష్టాత్మక బెస్ట్ సోషల్ సర్వీస్ అవార్డు అందజేత

### అవార్డు అందజేస్తున్న ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కాశీరాం బానోత్



**ఆత్మకూరు(ఎం),జూన్21/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామానికి చెందిన యువ జర్నలిస్ట్ రక్త దాత మేడి స్వామికి ప్రతిష్టాత్మక బెస్ట్ సోషల్ సర్వీస్ అవార్డు-2026 మాతృదేవో భవ పితృదోవో భవ సంస్థ 7వ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కాశీరాం బానోత్ చేతుల మీదుగా అవార్డు తీసుకోవడం జరిగింది. గ్రామీణ ప్రాంతాల్లో రక్త దాతగా సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా అందిస్తున్న విశేష సేవలను గుర్తుంచి. ఈ పురస్కారం చేసినట్లు మాతృదేవో భవ పితృదేవో భవ సంస్థ వ్యవస్థాపకులు డా కురుమేటి నవీన్ తెలిపారు. మేడి స్వామి మాట్లాడుతూ నా వంతు బాధ్యతగా సమాజం కోసం పని చేస్తానని తెలిపారు. ఈ అవార్డు అందజేసిన మాతృదేవో భవ పితృదేవో భవ సంస్థ వారికీ ధన్యవాదములు తెలిపారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో యోగ డే



**ఆత్మకూరు(ఎం),జూన్21/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం ఆదివారం రోజు యోగ డే సందర్భంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి,ఏఎన్ఎంలు, ఆశాకార్యకర్తలు,మరియు నీడ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు పారా లీగల్ వాలంటీర్ కానుగంటి శ్రీశైలం,తదితరులు పాల్గొనడం జరిగింది.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి



**ఆత్మకూరు(ఎం),జూన్21/క్రైమ్ మిర్రర్:** జాగృతి విద్యా సంస్థల చైర్మన్ , జీనియస్ హై స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ బొజ్జ సూర్య నారాయణ రెడ్డి అన్న కుమారుని వివాహానికి భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు . ఈ వివాహ మహోత్సవంలో కుటుంబ సభ్యులు , బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు .

# టీటీడీ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

### "యోగ–టీటీడీ ఆరోగ్యానంద" కార్యక్రమానికి విశేష స్పందన

### 14 రోజుల పాటు ప్రత్యేక యోగా శిక్షణ

### ప్రముఖ యోగా గురువు ఆర్.కే. రాజు మార్గదర్శకత్వంలో, కళాశాల ప్రిన్సిపాల్ బానోత్ సురేందర్



**కూకట్ పల్లి, జూన్ 21 (క్రైమ్ మిర్రర్) :** ప్రముఖ యోగా గురువు ఆర్.కే. రాజు మార్గదర్శకత్వంలో, కళాశాల ప్రిన్సిపాల్ బానోత్ సురేందర్ ఆధ్వర్యంలో;12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని తిరుమల తిరుపతి దేవస్థానములు (టీటీడీ) ఆధ్వర్యంలో నిర్వహించిన "యోగ–టీటీడీ ఆరోగ్యానంద" కార్యక్రమం ఘన విజయాన్ని సాధించింది. టీటీడీ ఛైర్మన్, ఈవో, జేఈవో మరియు డీఈవోల ఆదేశాల మేరకు జూన్ 7వ తేదీ నుండి జూన్ 21వ తేదీ వరకు ప్రత్యేక యోగా శిక్షణ కార్యక్రమాలను నిర్వహించి, యోగా దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా టీటీడీ నిర్వహిస్తున్న శ్రీ వెంకటేశ్వర వేదాంతవర్ధినీ సంస్కృత కళాశాల మరియు పాఠశాలలో కూడా ప్రత్యేక యోగా శిక్షణ తరగతులను ఏర్పాటు చేశారు. శారీరక ఆరోగ్యం, మానసిక ప్రశాంతత, ఆధ్యాత్మిక వికాసాన్ని పెంపొందించే లక్ష్యంతో నిర్వహించిన ఈ శిక్షణ కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఉద్యోగులు, స్థానిక భక్తులు మరియు ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.ప్రముఖ యోగా గురువు ఆర్.కే. రాజు మార్గదర్శకత్వంలో, కళాశాల ప్రిన్సిపాల్ బానోత్ సురేందర్ ఆధ్వర్యంలో వరుసగా 14 రోజుల పాటు యోగా సాధన, ప్రాణాయామం, ధ్యాన కార్యక్రమాలు నిర్వహించారు. యోగా ద్వారా ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకోవడం, ఒత్తిడిని తగ్గించుకోవడం, శరీర–మనస్సుల సమతుల్యతను సాధించడం వంటి అంశాలపై ప్రత్యేక అవగాహన కల్పించారు.అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమం విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు మరియు స్థానిక ప్రజల్లో విశేష చైతన్యాన్ని తీసుకువచ్చింది. యోగా భారతదేశం ప్రపంచానికి అందించిన అమూల్యమైన వారసత్వమని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో యోగా కీలక పాత్ర పోషిస్తుందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాల్గొన్న వారందరూ ప్రతిరోజూ యోగా సాధనను తమ జీవితంలో భాగంగా చేసుకోవాలని సంకల్పించారు. టీటీడీ ఆధ్వర్యంలో నిర్వహించిన "యోగ–టీటీడీ ఆరోగ్యానంద" కార్యక్రమం భక్తుల్లో ఆరోగ్య చైతన్యాన్ని పెంపొందించడంతో పాటు యోగా ప్రాముఖ్యతను మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడంలో విజయవంతమైంది.



# ఓటర్ల సవరణ ప్రక్రియ రాజ్యాంగబద్ధమైన నిరంతర ప్రక్రియ

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఓటర్ల సవరణ ప్రక్రియతో దేశద్రోహుల ఓట్లు, డబుల్ ఓట్లు, చనిపోయిన వారి ఓట్లు తొలగిస్తుంటే కాంగ్రెస్, బిఆర్ఎస్, ఎంఐఎం పార్టీలకు భయం పట్టుకుందని, ఓటర్ల సవరణ ప్రక్రియతో ఇతర ప్రాంతాల నుంచి అక్రమంగా వచ్చిన వారి ఓట్లు తొలగిపోతాయని ఇది వారి రాజకీయ భవిష్యత్తులకి దెబ్బ అని ఈ పార్టీలు భావిస్తున్నాయని తెలుపుతూ, ఇది కేంద్ర ప్రభుత్వం సొంతంగా తెచ్చిన కార్యక్రమం కాదని ఇది రాజ్యాంగబద్ధంగా కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహించే నిరంతర ప్రక్రియ అని బిజెపి రాష్ట్ర నాయకులు కొలను శంకర్ రెడ్డి తెలిపారు.

# ఉచిత వైద్య శిబిరాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరం

### మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు



**కూకట్ పల్లి, జూన్ 21 (క్రైమ్ మిర్రర్):** శేరిలింగంపల్లి నియోజక వర్గం, వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ పటేల్ కుంట పార్కు దగ్గర మెడిస్లాష్ మెడికల్ ప్లాట్ ఫామ్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించగా మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం వల్ల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తమ ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి సరైన సమయంలో వైద్య పరీక్షలు చేయించుకొని వైద్యుల సలహాల మేరకు సరైన మందులు వాడితే ఆనందకరమైన జీవితాన్ని గడపవచ్చు అని ఆయన తెలిపారు. ఈ శిబిరంలో బీపీ, షుగర్, తదితర వైద్య పరీక్షలు చేశారు. నిర్వాహకుడు వినోద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మూడు నెలలకు ఒకసారి వైద్య పరీక్షలు చేయించుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు. నేటి సమాజంలో ప్రైవేట్ హాస్పిటల్ వైద్యం ఖర్చుతో కూడుకున్నదని పేదలందరికీ ప్రైవేటు వైద్యం అందించాలనే సదుద్దేశంతో మేము మెడిస్లాష్ మెడికల్ ప్లాట్ ఫామ్ ను ఏర్పాటు చేశామని నీ ఫోన్లో ఈ యాప్ డౌన్లోడ్ చేసుకుంటే ఎమర్జెన్సీలో ఉచిత అంబులెన్స్ సౌకర్యం కల్పిస్తామన్నారు. అలాగే ప్రతి ప్రవేట్ హాస్పిటల్ లో ప్రత్యేక రాయితీలు వర్తిస్తాయని అన్నారు. వైద్యుల సూచనల మేరకు తగిన మందులు వాడాలనీ పోషక విలువలున్న ఆహారం తీసుకొని, ప్రతి రోజు తప్పనిసరిగా వ్యాయామం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెడిస్లాష్ మెడికల్ ప్లాట్ ఫామ్ ఫౌండర్ శరత్చంద్ర , ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# ఇచ్చిన హామీ నిలబెట్టుకున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

### ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి హామీ.. చౌటుప్పల్ కు అదనపు కోర్టు మంజూరు

### ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కృషితోనే చౌటుప్పల్ కు అదనపు కోర్టు మంజూరు

### మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు

### చౌటుప్పల్ కోర్టు ప్రభుత్వ న్యాయవాది వాకిటి నరసింహారెడ్డి

**చౌటుప్పల్, జూన్ 21,క్రైమ్ మిర్రర్ :** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కృషితోనే చౌటుప్పల్ కు అదనపు కోర్టు మంజూరు జరిగిందని చౌటుప్పల్ కోర్టు ప్రభుత్వ న్యాయవాది వాకిటి నరసింహారెడ్డి అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ..చౌటుప్పల్ లో కేసుల సంఖ్య ఎక్కువగా ఉందని, చౌటుప్పల్ కు అదనపు కోర్టు అవసరం ఉందని, బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అదనపు కోర్టు మంజూరు చేయాలని హైకోర్టుకు పలుమార్లు విన్నవించామన్నారు. దీంతో న్యాయవాదులు ఇచ్చిన విన్నపాలను పరిగణలోకి తీసుకున్న హైకోర్టు ఫిబ్రవరి,2025లో చౌటుప్పల్ లో అదనపు కోర్టు ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వానికి పంపించడం జరిగిందని తెలిపారు. దాదాపు సంవత్సరంన్నర నుంచి ఆర్థికపరమైన అనుమతుల కోసం పెండింగ్ లో ఉందని తెలిపారు. ఇట్టి విషయాన్ని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి, సంబంధిత మంత్రితో, రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి ఆర్థిక పరమైన అనుమతులను ఇప్పించారని గుర్తు చేశారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చౌటుప్పల్ లో అదనపు జూనియర్ సివిల్ కోర్టును మంజూరు చేస్తూ జీవో నెంబర్ : 44ను శనివారం జారీ చేసిందన్నారు. గతంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చౌటుప్పల్ కోర్టును సందర్శించినప్పుడు చౌటుప్పల్ లో అదనకు కోర్టు, సబ్ కోర్టుల ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారన్నారు. అదేవిధంగా సబ్ కోర్టు విషయంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చౌటుప్పల్ న్యాయవాదులను తన వెంట తీసుకొని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి మాట్లాడారన్నారు. చౌటుప్పల్ లో అదనపు కోర్టు ఏర్పాటు చేయించిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి, రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అదనపు కోర్టు ఏర్పాటుతో కేసుల సత్వర పరిష్కారంతో పాటు కక్షిదారులకు, న్యాయవాదులకు మేలు జరుగుతుందన్నారు.

# 30 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అభివృద్ధి శూన్యం

### కడ్తాల్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 30 నెలలు గడుస్తున్న అభివృద్ధి మాత్రం శూన్యం అనీ, కెసిఆర్ నాయకత్వంలోని టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం తాము చేసిన అభివృద్ధిగా చూపుతూ ప్రజలను మభ్య పెట్టాలని ప్రయత్నిస్తోందని కడ్తాల్ మాజీ జడ్పిటిసి, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జరుపుల రాధాకృష్ణ మెమొరియల్ ట్రస్ట్ చైర్మన్ జరుపుల దశరత్ నాయక్ అన్నారు. కడ్తాల్ మండలం నూతనంగా ఏర్పడిన తరువాత గత కెసిఆర్ ప్రభుత్వ హయాంలో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ సహకారంతో ఎమ్మార్వో కార్యాలయం కోటి 30 లక్షలతో నిర్మించుకోవడం జరిగిందని గుర్తు చేశారు. అదేవిధముగా కడ్తాల్ లో పోలీస్ స్టేషన్ నిర్మించడం జరిగిందన్నారు. అదేవిధంగా రెండు ఎకరాల భూ స్థలాన్ని కేటాయించి కస్తూరిబా పాఠశాలను మూడు కోట్ల 15 లక్షలతో నిర్మించడం జరిగిందని చెప్పారు. ఎంపీడీవో కార్యాలయానికి 50 లక్షల నిధులు మంజూరు చేయించి గ్రౌండ్ ఫ్లోర్ నిర్మించడంజరిగిందని ఫస్ట్ ఫోర్ నిర్మాణానికి కోటి రూపాయలు మంజూరు చేయడం జరిగిందని చెప్పారు. ఆ సమయంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని ఇప్పటికీ 30 నెలలు కావస్తున్న రాష్ట్రంలో రైతుబంధు సగం, ఋణమాఫీ సగం, ఇంద్రమ్మ ఇండ్లు సగం, భూభారతి సగం మొదలగు పథకాలు కాంగ్రెస్ పార్టీ సగం.. సగం అమలు చేసిందని ఏ ఒక్క హామీ సక్రమంగా అమలు చేయలేదని ఎంపీడీవో కార్యాలయం అద్దె భవనంలో కొనసాగుతుందని ఆ భవనంలో మండలానికి సంబంధించిన ఎలాంటి సమావేశాలుజరుపుకోవాలన్న మీటింగ్ హాల్ లేక అలాగే ఎంపీపీ చాంబర్ ఎంపిటిసి చాంబర్ ఎంపీడీవో ఛాంబర్ లేక ఇబ్బందులు పడుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. 24 గ్రామ పంచాయతీలకు సంబంధించిన కార్యదర్శులు సర్పంచులు. పదిమంది ఎంపిటిసిలు కనీసం ఆఫీస్ లో కూర్చునే పరిస్థితి లేదని చాలా ఇబ్బందికరంగా ఉంటుందని అన్నారు. అద్దె భవనంలో కలిగే ఇబ్బందులు ప్రభుత్వ భవనంలో కలుగొద్దని గత ప్రభుత్వం ఆలోచించి ఎంపీడీవో కార్యాలయానికి గ్రౌండ్ ఫోర్ ఫస్ట్ ఫోర్ ను మంజూరు చేయించి నిర్మాణం చేయబడితే కాంగ్రెస్ ప్రభుత్వం ఎంపీడీవో కార్యాలయ నిర్మాణానికి గ్రౌండ్ ఫ్లోర్ కు మాత్రమే పరిమితం చేసి ప్రారంభోత్సవం చేయడం సిగ్గుచేటని ఆయన అన్నారు.ఇప్పటికైనా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పంచాయతీరాజ్ మంత్రి తో మాట్లాడి ఫస్ట్ ఫ్లోర్ నిర్మించి సమావేశ హాల్ అదేవిధంగా మండలాధికారుల గదులను ఏర్పాటు చేయించాలని కడ్తాల్ మాజీ జెడ్పిటిసి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ కోరారు.

# తుర్కపల్లి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య





**ఆత్మకూరు(ఎం),జూన్21/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మండలంలోని బీల్యా నాయక్ తండ ,మాదాపురం ,రుస్తాపురం, రాంపురం, తిరుమలపురం, గ్రామాల్లో మహిళా సంఘాల అభివృద్ధికి తోడ్పడే విధంగా మహిళా సంఘం భవనాల నిర్మాణాలకు శంకుస్థాపనలు నిర్వహించారు. మహిళల ఆర్థిక, సామాజిక సాధికారతకు మహిళా సంఘాలు కీలకమని, వారి కార్యకలాపాలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు.ముల్కపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొని లబ్ధిదారులకు పట్టు బట్టలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబాలు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ యాట పొట్టేళ్లను అందజేసి ఆశీర్వదించారు.ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకొని అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. నిరుపేదలకు సొంత ఇంటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, మహిళల సాధికారత, మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఆయన అన్నారు. మహిళా సంఘాల భవనాలు నిర్మాణం పూర్తయిన తర్వాత సంఘాల కార్యకలాపాలు మరింత సమర్థవంతంగా సాగుతాయని, గ్రామీణ మహిళలకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా సంఘాల సభ్యులు, అధికారులు, గ్రామస్థులు మరియు లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన ఐసీఎఫ్ఏఐ బిజినెస్ స్కూల్ -- 'యోగ సంగమ్' కార్యక్రమానికి విశేష స్పందన

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** ఆరోగ్యకరమైన జీవనశైలి, మానసిక ప్రశాంతత, సమగ్ర శ్రేయస్సును ప్రోత్సహించే లక్ష్యంతో ప్రపంచవ్యాప్తంగా నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా, ఐసీఎఫ్ఏఐ బిజినెస్ స్కూల్ విద్యార్థి కార్యకలాపాల విభాగం ఆధ్వర్యంలో 'యోగ సంగమ్' పేరుతో ప్రత్యేక యోగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించింది. కళాశాల ప్రాంగణం యోగా సాధనతో ఉత్సాహభరితంగా మారగా, విద్యార్థులు, అధ్యాపకులు, ఆరోగ్యాభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొని యోగా ఆసనాలు, ప్రాణాయామం, ధ్యానం అభ్యసించారు. ఈ కార్యక్రమాన్ని ఐబీఎస్ అధికారిక ఫిట్‌నెస్ అండ్ స్పోర్ట్స్ క్లబ్ టీమ్ వి ఏ పి ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. క్లబ్ మెంటర్ ప్రొఫెసర్ శ్వేతా సింగ్, అంతర్గత యోగా నిపుణురాలు ప్రొఫెసర్ అనిత ఆచార్య, విద్యార్థి కార్యకలాపాల సమన్వయకర్త ప్రొఫెసర్ మాధవి గరికపర్తి మార్గనిర్దేశనం చేశారు.

**విద్యార్థుల నుంచి విశేష స్పందన**

మొదటి సంవత్సరం, రెండవ సంవత్సరం ఎంబీఏ విద్యార్థులు భారీ సంఖ్యలో హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు. ఐబీఎస్‌లోని వివిధ విద్యార్థి క్లబ్‌ల సభ్యులు సమష్టిగా పాల్గొనడం ద్వారా సంస్థలో నెలకొన్న ఐక్యత, సహకార స్ఫూర్తిని ప్రతిబింబించారు. కార్యక్రమాన్ని మరింత ప్రభావవంతంగా నిర్వహించేందుకు యోగాంత సంస్థకు చెందిన అనుభవజ్ఞులైన ధృవీకృత యోగా శిక్షకులను ప్రత్యేకంగా ఆహ్వానించారు. వారు విద్యార్థులకు వివిధ యోగా ఆసనాలు, ప్రాణాయామ



పద్ధతులు, ధ్యాన సాధనలను బోధించారు. ముఖ్యంగా మేనేజ్‌మెంట్ విద్యార్థులు ఎదుర్కొనే ఒత్తిడిని తగ్గించుకోవడం, ఏకాగ్రతను పెంపొందించుకోవడం, శారీరక–మానసిక సమతుల్యతను సాధించడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారు.

**యోగ సంగమ్'కు ప్రత్యేకత**

ఈ ఏడాది యోగా దినోత్సవ వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా, భారత ప్రభుత్వ ఆయుష్ మంత్రిత్వ శాఖ చేపట్టిన ప్రతిష్ఠాత్మక 'యోగ సంగమ్' కార్యక్రమంలో భాగంగా ప్రధాన యోగా దినోత్సవానికి ముందు వరుసగా 14 రోజుల పాటు ప్రత్యేక యోగా సాధన శిబిరాన్ని ఐబీఎస్ విజయవంతంగా నిర్వహించింది. ఈ రెండు వారాల సాధన ద్వారా విద్యార్థులు, అధ్యాపకులు యోగా యొక్క సమగ్ర ప్రయోజనాలను లోతుగా అర్థం చేసుకోవడమే కాకుండా, తమ బిజీ విద్యా జీవితంలో యోగాను నిత్యజీవితంలో భాగంగా మార్చుకునే దిశగా



ముందడుగు వేశారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా విద్యార్థి కార్యకలాపాల సమన్వయకర్త ప్రొఫెసర్ మాధవి గరికపర్తి మాట్లాడుతూ, ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన విశ్వవిద్యాలయ యాజమాన్యానికి, డైరెక్టర్‌కు, అధ్యాపకులకు, మెంటర్లకు, యోగా శిక్షకులకు, విద్యార్థులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. చివరగా పాల్గొన్న వారందరూ "యోగాను తమ దైనందిన జీవితంలో విడదీయరాని భాగంగా చేసుకొని ఆరోగ్యవంతమైన, ఆనందకరమైన జీవనాన్ని కొనసాగిస్తాము" అని ప్రతిజ్ఞ చేసి కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించారు. ఈ కార్యక్రమంలో టీమ్ విద్యార్థి కార్యకలాపాల విభాగం, ఐసీఎఫ్ఏఐ బిజినెస్ స్కూల్ పాల్గొన్నవారు: మొదటి, రెండవ సంవత్సరం ఎంబీఏ విద్యార్థులు మరియు వివిధ విద్యార్థి క్లబ్‌ల సభ్యులుపాల్గొన్నారు.



## కాటేదాన్ విశ్వకర్మ సంఘం భవనంలో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతి కార్యక్రమం

**గండిపేట(క్రైం మిర్రర్):** తెలంగాణ సిద్ధాంతకర్త, తెలంగాణ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, తెలంగాణ సాధనకై ఎన్నో పోరాటు ఎన్నో దీక్షలు, అకుంఠిత శ్రమ, ఆయన జీవిత కాలం నీ తృణప్రాయంగా వదులుకొని ఎంతో మేధస్సును, తోటి వారితో పంచుకోని ఈ తెలంగాణ రాష్ట్రం ఏర్పడడానికి ఎంతగానో శ్రమించి, ఉద్యమించి ఎంతో మందికి స్ఫూర్తిదాయకంగా నిలిచిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రాజేంద్రనగర్ మండల విశ్వబ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి వైనోజ్ మహేష్‌చారి ఆధ్వర్యంలో కాటేదాన్ విశ్వకర్మ సంఘం భవనంలో ఆయన వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంఘం అధ్యక్షులు పులిగిల్ల శ్రీనివాస్‌చారి, ఉపాధ్యక్షులు కాసోజు మాధవాచారి, జ్ఞానేశ్వర్‌చారి, రాజేంద్రనగర్ మండల అధ్యక్షులు రాంపల్లి రవీందర్‌చారి, ప్రధాన కార్యదర్శి వైనోజ్ మహేష్‌చారి, కమిటీ సభ్యులు డాక్టర్ వెంకటస్వామిచారి, గౌరోజు శ్రీధర్, ఆచారి, పాలోజు సంతోష్‌చారి, కొత్తజు సంతోష్‌చారి తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ ఆస్తిపత్రాలతో కోట్ల విలువైన భూమి విక్రయయత్నం భగ్నం

### నలుగురు అరెస్ట్?.. మరో నిందితుడి కోసం గాలింపు...



**గండిపేట(క్రైం మిర్రర్):** నార్సింగి పోలీస్‌స్టేషన్ పరిధిలోని నార్సింగి గ్రామం బృందావన్ కాలనీలో ఉన్న విలువైన భూమిని నకిలీ పత్రాల ఆధారంగా విక్రయించేందుకు యత్నించిన ముఠాను నార్సింగి పోలీసులు అరెస్ట్? చేశారు. ఈ ఘటనకు సంబంధించి నలుగురు నిందితులను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి నకిలీ ఆస్తి పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రాకరం కోకాపేట్‌కు చెందిన ఓ వ్యక్తి శనివారం నార్సింగి పోలీసులకు ఫిర్యాదు చేస్తూ బృందావన్ కాలనీలోని భూమిని కొందరు వ్యక్తులు నకిలీ పత్రాల ఆధారంగా విక్రయించేందుకు ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారన్నారు. దీనిపై నార్సింగి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఇందులో భాగంగా విజయవాడకు చెందిన మాకినేని శివశంకర ప్రసాద్(74), గుంటూరు జిల్లా తెనాలికి చెందిన కమ్మెల శ్రీనివాసరావు(58), కూకట్‌పల్లికి చెందిన నల్లం ఆదినారాయణ(60), విజయవాడకు చెందిన మజ్జి నరేష్(43)లను అరెస్ట్? చేశారు. వారి వద్ద నుంచి అనుమానస్పంద సేల్ డీడ్‌తో పాటు ఇతర సంబంధిత పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. ప్రాథమిక విచారణలో నిందితులు నిలువైన భూములపై తమకు యాజమాన్య హక్కులు ఉన్నట్లు నకిలీ పత్రాలను సృషట్టించి, వాటిని కొనుగోలుదారులకు విక్రయించేందుకు ప్రయత్నించినట్లు పోలీసులు గుర్తించారు. ఈ కేసులో మరో నిందితుడు పరారీలో ఉండగా, అతడిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయి. అరెస్టు చేసి నిందితులను కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం వారికి జ్యూడిషియల్ రిమాండ్ విధించిందన్నారు. స్వాధీనం చేసుకున్న పత్రాలపై సాంకేతిక, న్యాయపరమైన ధృవీకరణ కొనసాగుతుందని, ఈ కుట్రలో మరికొందరి ప్రమేయంపై కూడా దర్యాప్తు కొనసాగుతున్నట్లు పోలీసులు తెలిపారు. ఆస్తుల కొనుగోలు, విక్రయాల సమయంలో ప్రజలు సంబంధిత రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖల రికార్డులను తప్పనిసరిగా పరిశీలించి, పత్రాల ప్రామాణికతను ధృవీకరించుకున్న తర్వాతే లావాదేవీలు జరపాలని పోలీసులు సూచించారు.

## ప్రజా సంక్షేమం బీఆర్‌ఎస్‌తోనే సాధ్యం: కేటీఆర్

### కాంగ్రెస్ నుంచి బీఆర్‌ఎస్‌లో చేరిన పి.శివముదిరాజ్



**గండిపేట(క్రైం మిర్రర్):** ప్రజా సంక్షేమం కేవలం బీఆర్‌ఎస్ పార్టీతోనే సాధ్యమవుతుందని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. నియోజకవర్గాన్ని సందర్శించి కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐఆర్ కార్యక్రమానికి సంబంధించిన అంశాలపై పార్టీ శ్రేణులకు విస్తృతంగా వివరించి, భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్ధేశం చేశారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం హనుమాన్‌నగర్‌ను సందర్శించిన కేటీఆర్ అక్కడి ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు తమ సమస్యలను కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లగా, మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జీ కార్తీక్‌రెడ్డి, ఎస్ఐఆర్ ఇన్‌చార్జీ శ్రీధర్‌లతో కలిసి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు.

**బీఆర్‌ఎస్‌లో చేరిన పి.శివముదిరాజ్...**

రాజేంద్రనగర్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు పి.శివముదిరాజ్ కేటీఆర్ సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పూర్వం రెండుసార్లు డివిజన్ అధ్యక్షుడిగా, ఉద్యమకారుడిగా పని చేసిన శివముదిరాజ్ కాంగ్రెస్ పార్టీ నుంచి తిరిగి సొంత గూటికి చేరారు. ఆయనతో పాటు అయాజ్ షరీఫ్, సతీష్‌లు కూడా బీఆర్‌ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీ బలోపేతానికి కలిసి పని చేసి రాజేంద్రనగర్ నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం..

కేశంపేట,( క్రైమ్ మిర్రర్): మండల పరిధిలోని వేములనర్వ గ్రామానికి చెందిన సాయికిరణ్ శుక్రవారం శ్రీశైలం వెళ్తుండగా ప్రమాదానికి గురై అక్కడిక్కడే మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ పల్లెమోని సువర్ణ నరసింహులు మృతుని కుటుంబ సభ్యులకు తన ప్రగడ సంతాపం తెలియజేసి 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు మల్లేష్, చంద్రయ్య గ్రామస్తులు మనోహర్ గౌడ్, చిర్ర శ్రీను, ఆనంద్ రెడ్డి, చిర్ర రాజు, కటికె రమేష్, కటికే యాదయ్య, జరుపల నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



## పేదల సొంతింటి కలను నెరవేర్చిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోపాల్ నాయక్ ఇప్పాయిపల్లి గ్రామ సర్పంచ్ ఎర్రం పోటి మల్లేష్

**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** పేదల సొంతింటి కలను నెరవేర్చిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమని కుల్కచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాత్లావత్ గోపాల్ నాయక్ ఇప్పాయిపల్లి గ్రామ సర్పంచ్ ఎర్రం పోటి మల్లేష్ సూచించారు. వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలంలోని ఇప్పాయిపల్లి గ్రామంలో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి ఆదేశాలతో ఆదివారం ఇందిరమ్మ గృహప్రవేశంలో పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు సంక్షేమ పథకాలు అందాలంటే అది ఒక కాంగ్రెస్ ప్రభుత్వంతోనేనని వారు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి ఒక్కరికి సొంత ఇల్లు ఉండే విధంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని వారు తెలిపారు. గృహాలు లేని ఎంతోమందికి సొంతింటి కలను నెరవేర్చారని, లబ్ధిదారులు కూడా మా కలను సహకారం చేసినందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి పరిగి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఇప్పాయిపల్లి గ్రామ అధ్యక్షులు వడ్డే వెంకటయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ కురుంపల్లి నర్సింలు, ఇందిరమ్మ గ్రామ కమిటీ సభ్యులు నీల రాఘవేందర్, కమ్మరి నిర్మల, వార్డ్ మెంబర్ బోరింగ్ లక్ష్మి



నర్సింలు, మాజీ వార్డ్ మెంబర్ ఎర్రం పోటీ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రం ఆంజనేయులు, ఎర్ర మైబు, ఎర్రం మల్లయ్య ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు జానయ్య చెన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

## భార్యపై కక్ష.. ముగ్గురి ప్రాణాలు బలి

### మిర్యాలగూడ త్రిపుల్ మర్డర్ మిస్టరీ ఛేదించిన పోలీసులు

### ధనలక్ష్మి, పిల్లలను హత్య చేయాలన్న పథకం

### ఇంట్లో లేకపోవడంతో మరో ముగ్గురిపై పెట్రోల్ పోసి నిప్పంటింపు

### సీసీ కెమెరాలు, సాంకేతిక ఆధారాలతో నిందితుడి అరెస్ట్

**మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, జూన్ 21:** కలాల్‌వాడలో జూన్ 4న జరిగిన అగ్నిప్రమాద ఘటన వెనుక పథకం ప్రకారం జరిగిన దారుణ హత్యాకాండ ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. తొలుత ప్రమాదవశాత్తు జరిగిన అగ్నిప్రమాదంగా భావించిన ఈ ఘటనలో ముగ్గురు సజీవదహనమవగా, విస్తృత దర్యాప్తు అనంతరం నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపిన వివరాల ప్రకారం.. ప్రకాశం జిల్లా సింగరాయకొండ మండలానికి చెందిన కాళహస్తి శిరీష్‌కుమార్ (38) ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు. 2023లో తెలుగు మ్యాట్రిమోనీ ద్వారా మిర్యాలగూడకు చెందిన నక్క ధనలక్ష్మితో పరిచయం ఏర్పడి వివాహం చేసుకున్నాడు. ఆమె కోసం ఆస్తులు విక్రయించడం, ఇల్లు నిర్మాణానికి భారీగా ఖర్చు చేయడం, అప్పులు చేయడం చేశాడు. అనంతరం ఇద్దరి మధ్య విభేదాలు తలెత్తడంతో ధనలక్ష్మి అతడిని దూరం పెట్టింది. ఇతర మహిళలను వివాహం పేరుతో మోసం చేసిన కేసుల్లో జైలుకు వెళ్లిన సమయంలో కూడా ధనలక్ష్మి తనకు సహకరించలేదన్న ఆగ్రహంతో ఆమెపై కక్ష పెంచుకున్నాడు. జైలు నుంచి విడుదలైన తర్వాత ధనలక్ష్మి, ఆమె పిల్లలను హత్య చేయాలని పథకం రచించాడు. ఘటన జరిగిన రాత్రి ఇంటికి చేరుకున్న నిందితుడు, ధనలక్ష్మి కుటుంబ సభ్యులు అక్కడ లేకపోవడంతో నిద్రిస్తున్న వనం చంద్రమ్మ (48), ఆమె మనవడు లక్ష్మణ్ (17), మనవరాలు ప్రణతి (15)లపై పెట్రోల్ చల్లి నిప్పంటించాడు. మంటల్లో చిక్కుకుని ముగ్గురూ సజీవదహనమయ్యారు. ఘటన అనంతరం పరారైన నిందితుడిని ప్రత్యేక దర్యాప్తు బృందాలు సీసీ కెమెరా ఫుటేజీలు, సాంకేతిక ఆధారాలు, పెట్రోల్ వాసన వచ్చిన బకెట్ తదితర సాక్ష్యాల ఆధారంగా గుర్తించి అరెస్ట్ చేశాయి. అతడి నుంచి స్కూటీ, పెట్రోల్



క్యాన్, బకెట్, పాక్షికంగా కాలిపోయిన షర్ట్, హెల్మెట్, సెల్‌ఫోన్, చెప్పులను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

**కేసు ఛేదించిన పోలీసులకు ప్రశంసలు**

క్లిష్టమైన కేసును వేగంగా ఛేదించిన డీసీఆర్‌బీ డీఎస్పీ జి. రవి, మిర్యాలగూడ వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఎం. నాగభూషణరావు తదితర పోలీసు సిబ్బందిని ఎస్పీ అభినందిస్తూ ప్రశంసాపత్రాలు, రివార్డులు ప్రకటించారు.

# లక్ష్మీగూడాలో త్రాగునీరు, భూగర్భ డ్రై నేజీనేజీపై ప్రజల ధర్నా

## సంఘీభావం తెలిపిన తోకల శ్రీనివాస్‌రెడ్డి

## ప్రజల పక్షాన పోరాడుతూ వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తాం

## రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గ ఇన్‌చార్జీ తోకల శ్రీనివాస్‌రెడ్డి






**గండిపేట(క్రైం మిర్రర్):** మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ లక్ష్మీగూడా రాజీవ్ గృహకల్ప(పింక్ క్వాటర్స్) ప్రాంతంలో ప్రజలు ఎన్నో ఏళ్లగా త్రాగునీరు, భూగర్భ డ్రై నేజీ సమస్యలుపై అధికారులకు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసుకున్న వినతిపత్రాలు అందజేసిన విన్నమించుకున్న సమస్యలు తీరకపోవడంతో ప్రజలు ధర్నాకు దిగారు. వారికి సానుభూతి తెలుపుతూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గ ఇన్‌చార్జీ తోకల శ్రీనివాస్‌రెడ్డి అక్కడికి చేరుకోని సంఘీభావం తెలిపారు. త్రాగునీరు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం వెంటనే దిగివచ్చి ప్రజలకు తగు నీటి సమస్యను పరిష్కిరంచాలని డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌కి ఓటేసిన జనాలంటే ఎంత తేలికగా చులకనగా కనిపిస్తున్నారని మండిపడ్డారు. ఎన్నిసార్లు అధికారులకు విన్నవించుకున్న ఒక్కసారైనా స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ ఈ కాలనీకి ఏరియాకి వచ్చిందా అని ప్రశ్నించారు. ఒక్కసారైనా ప్రజలను కలిసి ఇక్కడున్న సమస్యలు అడిగి తెలుసుకున్న పాపానపోలేదన్నారు. చిత్తశుద్ధి ఏమైనా ఉందా అని ఈ కాలనీలో సుమారు 36 కుటుంబాలు క్వార్టర్స్ సుమారు 900 కుటుంబాలు ఈ పరిస్థితులలో నివసిస్తుంటే ఈ పేద కుటుంబాలంటే ప్రకాష్‌గౌడ్‌కి లెక్క లేదా అని ప్రశ్నించారు. లేదా వీళ్ల ప్రాణాలకు వీళ్లు బతుకులకు విలువ లేదా అని గట్టిగా ప్రశ్నించారు. ఇప్పుడున్న ప్రభుత్వం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం స్మార్ట్ సిటీ కేర్‌ఆఫ్ ఫ్యూచర్ సిటీ చేస్తా లేకుంటే సీఈవో చేస్తా అని మాటలకు పరిమితం అవుతున్నారు తప్ప కనీసం కాలనీలలో ఉండే ప్రజలకు మంచినీటిని కూడా అందించలేకపోతున్నారన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు కనిపించడం లేదా అని నిలదీశారు. నగరం నడిబొడ్డులో ఉన్న ఈ కాలనీ మంచినీటికి ఇంత అవస్థలు పడుతుంటే స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వానికి కనిపించడం లేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు బిందెలు పట్టుకోని మంచి నీటి కోసం అవస్థలు పడుతున్నారంటే ఎక్కడున్నావ్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ వైఫల్యం లేకుంటే అధికారుల వైఫల్యంమా కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యామ అన్నారు. వెంటనే ప్రభుత్వం దిగివచ్చి ప్రజలకు మంచినీఇ సరఫరా చేయాలని లేకపోతే స్థానికులంతా కలిసి జలమండలి కార్యాలయం ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ సైతం స్పందించకపోతే వారి ఇంటిని సైతం ముట్టడిస్తామని తెలిపారు. ప్రభుత్వం పేద ప్రజల ఉసురుపోసుకోకుండా వారికి నీటి సౌకర్యం కల్పించాలని లేనియడల ఈ ధర్నా ఉద్యమంలో మారుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బుచ్చిరెడ్డి, రావుల భాస్కర్, డివిజన్ మాజీ అధ్యక్షులు అడికే జనార్ధన్, తలారి చిన్న, బబ్లూ, నర్సిరెడ్డి, ఎల్.వి.రెడ్డి, పృధ్వీరాజ అడికే శివ, నర్సింహరెడ్డి, సచిన్, అంజమ్మ, లత, యాదమ్మ, పద్మ, పుష్ప, బి.రామకృష్ణ, ఎన్ను శంకర్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, రాజేష్, శ్రీనివాస్‌రెడ్డి, నరేష్, చెన్నయ్య, రవి, సురేష్, తదితరులు పాల్గొన్నారు.



# నిందితుడికి కఠిన శిక్ష పడాలి

### పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నం చేసిన భార్య.. అడ్డుకున్న పోలీసులు

**మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, జూన్ 21:** మిర్యాలగూడ పట్టణంలోని కలాల్వాడలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురిని సజీవ దహనం చేసిన కేసులో నిందితుడికి కఠిన శిక్ష విధించాలని డిమాండ్ చేస్తూ నిందితుడి భార్య ధనలక్ష్మి ఆదివారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఒన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ సమీపంలో ఆమె ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకునేందుకు ప్రయత్నించగా, అప్రమత్తమైన పోలీసులు అడ్డుకుని అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా ధనలక్ష్మి మాట్లాడుతూ.. నిందితుడు శిరీష్‌కుమార్ గతంలో ఇద్దరు మహిళలను వివాహం చేసుకుని మోసం చేశాడని ఆరోపించారు. తనను హత్య చేయాలనే ఉద్దేశంతోనే ఇంట్లో నిద్రిస్తున్న వారితో పాటు తాను కూడా ఉన్న సమయంలో అగ్నికి ఆహుతి చేసే ప్రయత్నం చేశాడని పేర్కొన్నారు. ముందస్తు ప్రణాళిక ప్రకారమే ముగ్గురిని హత్య చేసి దానిని ప్రమాదంగా చిత్రీకరించేందుకు యత్నించాడని ఆరోపించారు. నిందితుడిపై కఠిన చర్యలు తీసుకుని అత్యంత కఠిన శిక్ష పడేలా చూడాలని ఆమె పోలీసులను కోరారు. కాగా, ధనలక్ష్మి ఆత్మహత్యాయత్నం ఘటనపై పోలీసులు విచారణ చేపట్టారు.

# ముగ్గురి హత్య కేసులో నిందితుడికి కఠిన శిక్ష విధించాలి




**మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, జూన్ 21:** మిర్యాలగూడ పట్టణంలోని కలాల్వాడలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురిని సజీవ దహనం చేసిన ఘటనలో నిందితుడు శిరీష్‌కుమార్‌కు కఠినాతికఠిన శిక్ష విధించాలని బంధువులు, స్థానికులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ ఎదుట బ్యానర్‌తో ఆందోళన నిర్వహించారు. పథకం ప్రకారమే ముగ్గురిని హత్య చేసి, దానిని అగ్నిప్రమాదంగా చిత్రీకరించేందుకు ప్రయత్నించాడని ఆందోళనకారులు ఆరోపించారు. కేసులో నిందితుడిపై కఠిన చర్యలు తీసుకుని, చట్టపరంగా అత్యంత కఠిన శిక్ష పడేలా పోలీసులు చర్యలు చేపట్టాలని వారు కోరారు.

# క్రీడల్లో రాణించి మిర్యాలగూడకు పేరు తేవాలి

### చైర్మన్ కప్ క్రికెట్, రాష్ట్ర సీనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ విజేతలకు బహుమతుల ప్రదానం

### యువతలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే సాధనం క్రీడలే: ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి





**మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, జూన్ 21:** క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బీఎల్‌ఆర్) అన్నారు. ఆదివారం మిర్యాలగూడ పట్టణంలోని ఎన్‌ఎస్పీ క్యాంప్ గ్రౌండ్‌లో నిర్వహించిన చైర్మన్ కప్ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విజేతలు, రన్నరప్ జట్లకు ట్రోఫీలు, నగదు బహుమతులు అందజేసి అభినందించారు. అనంతరం పట్టణంలోని క్లియో స్పోర్ట్స్ అరేనాలో నల్గొండ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన యోనెక్స్-సన్‌రైజ్ 12వ తెలంగాణ రాష్ట్ర సీనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్--2026 ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. వివిధ విభాగాల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు ట్రోఫీలు, బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో క్రీడల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించి మిర్యాలగూడకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమాల్లో క్రీడా సంఘాల ప్రతినిధులు, నిర్వాహకులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, క్రీడాకారులు, అభిమానులు, యువత పాల్గొన్నారు.



# నీట్ విద్యార్థులు ఆ సౌకర్యం వినియోగించుకోవడం చూశాక మనసంతా ఆనందంతో నిండిపోయింది: పొన్నం ప్రభాకర్

### ఇది విద్యార్థుల సంక్షేమానికి నిదర్శనమన్న మంత్రి పొన్నం ప్రభాకర్.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తీసుకున్న నిర్ణయమని ప్రశంస

నేడు జరిగిన రీ-నీట్ పరీక్ష సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం కల్పించిన ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యాన్ని వేలాది మంది విద్యార్థులు సద్వినియోగం చేసుకోవడం పట్ల రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రత్యేక సౌకర్యం ద్వారా విద్యార్థులు ఎలాంటి రవాణా ఇబ్బందులు లేకుండా సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకొని, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాశారని ఆయన తెలిపారు. నీట్ విద్యార్థులు ఉచిత ప్రయాణ సౌకర్యం వినియోగించుకోవడం చూశాక మనసంతా ఆనందంతో నిండిపోయిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తీసుకున్న ఈ నిర్ణయం, విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతకు నిదర్శనమని మంత్రి పేర్కొన్నారు. ఈ ఉచిత ప్రయాణ సౌకర్యంపై విద్యార్థులు, వారి తల్లిదండ్రుల నుంచి మంచి స్పందన వచ్చిందన్నారు. విద్యార్థుల ఉన్నత లక్ష్యాల సాధనలో వారికి అన్ని విధాలుగా అండగా నిలిచేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని పొన్నం ప్రభాకర్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ప్రజా పాలనలో భాగంగా విద్యార్థుల సంక్షేమానికి మరిన్ని చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.




# రాజ్యాంగానికి వ్యతిరేకంగా అవిశ్వాస తీర్మానం - వెదిరె విజేందర్ రెడ్డి



**మునుగోడు క్రైమ్ మిర్రర్:** మునుగోడు మండలములోని పలివెల గ్రామ పంచాయతీలో వార్డు సభ్యులు చేత ఎన్నుకోబడిన ఉప సర్పంచ్ పైన అవిశ్వాస తీర్మానం రాజ్యాంగానికి వ్యతిరేకం అని ఉప సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు వెదిరే విజేందర్ రెడ్డి అన్నారు. రాజ్యాంగానికి విరుద్ధంగా పలివెల గ్రామ పంచాయతీ పాలక వర్గం తీరు ఉందని, ఉప సర్పంచ్ ను తొలగించాలి అంటే కనీసం పదవి కాలం నాలుగు సంవత్సరాలు పూర్తి అవ్వాలి అని గుర్తుకు తెచ్చారు. రాజ్యాంగాన్నికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న పలివెల పాలక వర్గం తీరును వ్యతిరేకించారు.

# యోగతో సంపూర్ణ ఆరోగ్యం

### రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇన్‌చార్జీ, రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్‌రెడ్డి





**గండిపేట(క్రైం మిర్రర్):** యోగతో సంపూర్ణ ఆరోగ్యం అని రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇన్‌చార్జీ, రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. కాటేదాన్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు పాండుయాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం జై గురుదేవ్ యోగ గ్రూప్ గురువు విజయకుమార్, విమల నేతృత్వంలో బాబుల్‌రెడ్డినగర్‌లోని బొడ్రాయి చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తోకల శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ దూదృష్టి కలిగిన, అభివృద్ధి ఆధారిత పాలన విజయవంతంగా 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా దేశవ్యాప్తంగా అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. ప్రతి ఒక్కరు యోగాసనాలు యోగానిధి శరీరత్వానికి శరీరకంగా మానసికంగా బలంగా ఉండటానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. యోగ వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని యోగ ప్రతి రోజు చేయడం ద్వారా పరిపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు వెంకటరమణగుప్తా, రావుల భాస్కర్, మురళీధర్‌రెడ్డి, సంతోష్ గౌడ్, మధుసూధన్‌రెడ్డి, రామారావు, శేఖర్, రమేష్‌రెడ్డి, శంకర్, రాజు, స్వామి, కిరణ్, రాజలింగం, శంకర్‌రెడ్డి, డివిజన్ నాయకులు, బస్తీలోని ప్రజలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వయం ఉపాధిని ఎంచుకొని అభివృద్ధి చెందాలి

### పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి దోమ మాజీ జెడ్పిటిసి నాగిరెడ్డి

క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: యువత స్వయం ఉపాధి ఎంచుకొని జీవితంలో అభివృద్ధి చెందాలని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి, దోమ మండల మాజీ జెడ్పిటిసి నాగిరెడ్డి సూచించారు. వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం ముజాహిద్పూర్ గ్రామంలో చాపల యాదయ్య నూతనంగా ఏర్పాటు చేసుకున్న ఆన్లైన్ షాపును ఆదివారం ప్రారంభం చేసి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి యువత చెడు మార్గంలో వెళ్లకుండా స్వయం ఉపాధి నేర్చుకొని జీవితంలో స్థిరపడాలని అభివృద్ధి చెందాలని వారు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాలకు ఆశపడకుండా నేటి యువత నైపుణ్యం కలిగిన స్వయం ఉపాధి నేర్చుకొని ఎదగాలని కుటుంబానికి ఆసరాగా ఉండాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ కుల్కచర్ల మండలం మాజీ అధ్యక్షులు సారా శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి డాక్టర్ శ్యామ్, అరవిందు, గుండా రాజు, మాసాని పెంటయ్య, శేఖర్, యువకులు తదితరులు పాల్గొన్నారు,



# రాజకీయాల్లోకి అల్లు అర్జున్ ..



టాలీవుడ్‌లో ప్రస్తుతం ఓ ఆసక్తికరమైన చర్చ జోరుగా సాగుతోంది. సినీ రంగంలో స్టార్‌డమ్‌ను ఆస్వాదిస్తున్న పలువురు హీరోలు రాజకీయాల వైపు ఆసక్తి చూపుతున్నారనే వార్తలు ఎప్పటికప్పుడు వినిపిస్తుంటాయి. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల్లో సినిమాల నుంచి రాజకీయాల్లోకి అడుగుపెట్టి ప్రజాదరణ పొందిన నాయకుల సంఖ్య ఎక్కువగానే ఉంది. తాజాగా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడం, తమిళనాడులో దళపతి విజయ్ ఏకంగా సీఎం కావడం సినీ వర్గాల్లో కొత్త చర్చలకు తెరలేపింది. ఈ నేపథ్యంలో ఇప్పుడు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ రాజకీయ రంగప్రవేశంపై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం వైరల్ అవుతున్న వార్తల ప్రకారం, బన్నీ భవిష్యత్తులో రాజకీయాల్లోకి అడుగుపెట్టేందుకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారని ప్రచారం సాగుతోంది. అంతేకాకుండా తమిళనాడులో విజయ్ అనుసరించిన మోడల్‌ను అధ్యయనం చేస్తూ అదే తరహా రాజకీయ ప్రణాళికను సిద్ధం చేస్తున్నారనే ఊహాగానాలు కూడా వినిపిస్తున్నాయి. ఫిలింనగర్ వర్గాల్లో చక్కర్లు కొడుతున్న కథనాల ప్రకారం, అల్లు అర్జున్ ఇటీవల కొందరు ప్రముఖ రాజకీయ వ్యూహకర్తలతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించినట్లు సమాచారం. ఈ భేటీల్లో భవిష్యత్తు రాజకీయ అవకాశాలు, ప్రజల్లో ప్రభావాన్ని పెంచుకునే మార్గాలు, అభిమాన సంఘాలను మరింత బలోపేతం చేసే అంశాలపై చర్చ జరిగినట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఈ సమావేశాలపై ఇప్పటివరకు ఎలాంటి అధికారిక సమాచారం బయటకు రాలేదు. మరో ఆసక్తికర అంశం ఏమిటంటే.. అల్లు అర్జున్ 2034 ఎన్నికలను లక్ష్యంగా చేసుకుని దీర్ఘకాలిక రాజకీయ ప్రణాళికను రూపొందిస్తున్నారనే వార్తలు కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ప్రత్యక్ష రాజకీయాల్లోకి వెంటనే కాకుండా, ముందుగా అభిమాన సంఘాల ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలను విస్తరించి, క్రమంగా ప్రజల్లో బలమైన పునాదిని నిర్మించుకోవాలనే ఆలోచనలో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. అల్లు అర్జున్‌కు ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దేశవ్యాప్తంగా భారీ అభిమాన గణం ఉంది. 'పుష్ప' ఫ్రాంచైజీ విజయంతో ఆయన పాన్ ఇండియా స్టార్‌గా ఎదిగారు. ఉత్తరాది రాష్ట్రాల్లో కూడా బన్నీకి విపరీతమైన ఫాలోయింగ్ ఏర్పడింది. రాజకీయాల్లోకి అడుగుపెట్టే పరిస్థితి వస్తే ఈ అభిమాన బలం ఆయనకు ప్రధాన అస్త్రంగా మారే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. గతంలో కూడా అల్లు అర్జున్ రాజకీయ ప్రవేశంపై ఇలాంటి వార్తలు అనేకసార్లు ప్రచారంలోకి వచ్చాయి. అయితే ప్రతిసారి ఆయన సన్నిహిత వర్గాలు వాటిని ఖండించాయి. ప్రస్తుతం మరోసారి అదే తరహా ప్రచారం ఊపందుకోవడంతో అభిమానులు కూడా ఆసక్తిగా గమనిస్తున్నారు.

# మహేష్ బాబాయ్ నాకు చాలా ఫీడ్‌బ్యాక్ ఇచ్చాడు



ఘట్టమనేని కుటుంబం నుంచి మరో వారసుడు హీరోగా పరిచయం అవుతున్నాడు. కృష్ణ మనవడు, మహేష్ బాబు అన్న రమేష్ బాబు కొడుకు జయకృష్ణ శ్రీనివాస మంగాపురం సినిమాతో హీరోగా ఎంట్రీ ఇస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి అజయ్ భూపతి దర్శకత్వం వహిస్తున్నారు. జయకృష్ణ డెబ్యూ విషయంలో మహేష్ బాబు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నాడట. సినిమా కంటెంట్, ఎమోషన్ అన్నింటినీ దగ్గరుండి గమనించి, తన ఫీడ్‌బ్యాక్ ఇచ్చాడని జయకృష్ణ స్వయంగా వెల్లడించాడు. మహేష్ ఇచ్చిన సూచనలు ఈ సినిమాకు చాలా హెల్ప్ అయ్యాయని జయకృష్ణ చెబుతున్నాడు. శ్రీనివాస మంగాపురం గురించి జయకృష్ణ మాట్లాడుతూ.. ఈ సినిమా లోతైన ఎమోషన్ కలిగిన సినిమా. నటుడిగా నన్ను నేను ప్రూవ్ చేసుకోవడానికి ఇది సరైన కథ అని పేర్కొన్నాడు. ఈ సినిమాలో రవీనా టాండన్ కూతురు రాషా తడానీ హీరోయిన్‌గా నటిస్తోంది. కృష్ణ జయంతి సందర్భంగా ఈరోజు సినిమాలోని పాత్రలను పరిచయం చేశారు. ఈ చిత్రం జులై 9న థియేటర్లలో విడుదల కానుంది.

**తాతయ్య ఆశీస్సులు నాతో ఉంటాయి**

"తాతయ్య కృష్ణగారు నాకు దేవుడితో సమానం. ఆయన ఎక్కడ ఉన్నా తన ఆశీస్సులు నాతో ఉంటాయని నమ్ముతున్నాను. తాతయ్య పుట్టినరోజు సందర్భంగా మీ అందర్నీ కలవడం హ్యాపీగా ఉంది. హీరో అవ్వాలనే ఆలోచనకు ప్రేరణ మా బంగారు తాతయ్య (కృష్ణ సోదరుడు--నిర్మాత ఆదిశేషగిరి రావు). అలాగే మా బాబాయ్ మహేశ్‌బాబుకి నేను డైహార్డ్ ఫ్యాన్‌ని. ఈ సినిమా ఫస్ట్ లుక్, టీజర్‌ను లాంచ్ చేసి, ఫీడ్‌బ్యాక్ ఇస్తూ, నన్ను ప్రోత్సహిస్తున్న మా బాబాయ్‌కి థ్యాంక్స్. ఈ సందర్భంగా మా నాన్న రమేశ్‌బాబుగారిని తలచుకుంటున్నాను. మా తాతగారితో 'అగ్నిపర్వతం', బాబాయ్ మహేశ్‌బాబుగారితో 'రాజకుమారుడు' చేశారు దత్తుగారు. ఇప్పుడు నన్ను హీరోగా పరిచయం చేస్తున్న ఆయనకు రుణపడి ఉంటాను.

ఈ సినిమాను ప్రేక్షకులు ఎంజాయ్ చేస్తారని నమ్ముతున్నాను. "ఈ సినిమా నా కెరీర్‌లో ఎప్పటికీ గుర్తుండిపోతుంది" అన్నారు రాషా. "కృష్ణగారు నిజమైన సూపర్‌స్టార్. ఆయన చేసినంత రిస్క్ ఏ హీరో కూడా చేసి ఉండరు. ఆ కృష్ణగారి క్వాలిటీస్ జయకృష్ణలో ఉన్నాయి. జయకృష్ణ పెద్ద హీరో అవుతాడని దర్శకుడు అజయ్ భూపతి అన్నారు. "కృష్ణగారిలాగే జయకృష్ణ కూడా తన ప్రతిభను చూపించాడు" అని పేర్కొన్నారు తమ్మారెడ్డి భరద్వాజ్. "జయకృష్ణ న్యూయార్క్‌లో ఫిల్మ్ కోర్సు చదివాడు. ఈ సినిమాతో జయకృష్ణ హీరోగా పరిచయం కావడం ఆనందంగా ఉంది" అని తెలిపారు ఆదిశేషగిరి రావు. "శ్రీనివాస మంగాపురం' అని పేరు పెట్టడమే ఈ సినిమా మొదటి విజయం" అన్నారు దర్శక--నిర్మాత కె. రాఘవేంద్ర రావు.

# ఆమె నిబద్ధత చూసి ఆశ్చర్యపోయా

ప్రస్తుతం భారీ అంచనాలతో తెరకెక్కుతున్న పానిండియా సినిమాల్లో 'టాక్సిక్' తొలి వరుసలో ఉంటుంది. 'కేజీఎఫ్'ఫేం యశ్ కథానాయకుడిగా గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రంలో కియారా అద్వాణీ కథానాయికగా నటిస్తున్న విషయం తెలిసిందే. నిర్మాణం తుదిదశకు చేరుకున్న ఈ చిత్రం త్వరలో విడుదల కానున్నది. ఈ సందర్భంగా కియారా తన తాజా ఇంటర్వ్యూలో 'టాక్సిక్' సెట్‌లో తన అనుభవాలను పంచుకున్నది. 'డైరెక్టర్ గీతూ మోహన్‌దాస్ నిబద్ధత చూసి ఆశ్చర్యపోయా. టైమ్‌కి చాలా విలువ ఇచ్చేవారామె. ఒకసారి ఫోన్ చేసి.. 'రేపు నువ్వు సెట్‌లోకి రాగానే పూర్తిగా పాత్రలోనే ఉండాలి. ఎలాంటి మర్యాదలు, పలకరింపులు వద్దు. నేరుగా క్యారెక్టర్ జోన్‌లోకి వచ్చేయాలి' అని సీరియస్‌గా చెప్పారు. నిజానికి నేను ఆ విధానానికి పూర్తి వ్యతిరేకం. సెట్‌లోకి రాగానే ముందు అందర్నీ విష్ చేయడం నాకు అలవాటు. లొకేషన్లో ఉత్సాహంగా ఉండే మనిషిని. కానీ డైరెక్టర్ మాట వినాలి కాబట్టి తను చెప్పినట్టే చేశాను' అని గుర్తు చేసుకున్నది కియారా అద్వాణీ. ఇందులో నదియా అనే పాత్రలో కియారా నటిస్తుండగా, నయనతార గంగ పాత్రలో కనిపించనున్నది. 'ఎలిజిబెత్' అనే పాత్రలో హ్యూమా ఖురేషి, 'రెబెకా'గా తారా సుతారియా, 'మెలిసా' పాత్రలో రుక్మిణి వసంత్ కనిపించనున్నారు.





# టీఎఫ్‌సీసీ షార్ట్‌ఫిల్మ్ ఫెస్టివల్

సినీరంగంలో ఔత్సాహికుల్ని ప్రోత్సహించేందుకు షార్ట్‌ఫిల్మ్ ఫెస్టివల్‌ను నిర్వహించబోతున్నామని తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ (టీఎఫ్‌సీసీ) అధ్యక్షుడు ప్రతాని రామకృష్ణగౌడ్ తెలిపారు. ఇందులో పాల్గొనడానికి ఎలాంటి ప్రవేశ రుసుము లేదని, 5 నుంచి 25 నిమిషాల నిడివి గల షార్ట్‌ఫిల్మ్‌లను ఎంట్రీకి పంపించవచ్చుని, ఎంట్రీలను జూన్ 13వ తేదీ వరకు స్వీకరిస్తామని చెప్పారు. ఎంపిక చేసిన విజేతలకు జూన్ 21న హైదరాబాద్‌లో అవార్డులను ప్రదానం చేస్తామన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈ ఫెస్టివల్‌ను ప్రారంభిస్తున్నామని, మొత్తం 20 విభాగాల్లో అవార్డులను అందజేస్తామని, ఇకపై ప్రతీ ఏడాది ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన ఆర్.కె.గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎఫ్‌సీసీ ఉపాధ్యక్షుడు గురురాజ్, అల్లా భక్షు, కో ఆర్డినేషన్ కమిటీ సెక్రటరీ ప్రకాష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్కంఠ భరితంగా రిస్క్

సందీప్ అశ్వ, సన్యా ఠాకూర్ ప్రధాన పాత్రధారులుగా రూపొందుతున్న చిత్రం 'రిస్క్'. సంగీత దర్శకుడు ఘంటాడి కృష్ణ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తుండటం విశేషం. జీకే మిరాకిల్స్ పతాకంపై రూపొందుతున్న ఈ సినిమా విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ఈ సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ని ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్సీ మధుసూదనాచారి ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసి చిత్రబృందానికి శుభాకాంక్షలు అందించారు. 'సంగీత దర్శకునిగా ప్రేక్షకుల అభిమానాన్ని చూరగొన్న నేను దర్శకునిగా చేస్తున్న తొలి ప్రయత్నమిది. సినిమా బాగా వచ్చింది. ఈ సినిమాకు 'రిస్క్' అనే టైటిల్ యాప్ట్. ఉత్కంఠను కలిగించేలా సినిమా ఉంటుంది. టీమ్ అంతా అకింతభావంతో పనిచేశారు. మ్యూజిక్ కూడా బావుంటుంది' అని ఘంటాడి కృష్ణ అన్నారు. ఇంకా హీరో సందీప్, 30ఇయర్స్ పృథ్వీ, మల్కాపురం శివకుమార్, అషురెడ్డి కూడా మాట్లాడారు.



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.